
సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
శుక్రవారం 04 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 186
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## గ్రూప్-1లో అవకతవకలపై పిటిషన్లు

ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ
విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్,జులై 3(సాక్ష్యం): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని

మిగతా 2 లో..




## తిరిగి ప్రారంభమైన అమెరికా స్టూడెంట్ వీసాలు

న్యూఢిల్లీ,జులై 3(సాక్ష్యం): అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విదేశీ విద్యార్థులకు శుభవార్త. సుమారు నెల రోజుల విరామం తర్వాత విద్యార్థి వీసా దరఖాస్తుల స్వీకరణను పునఃప్రారంభించినట్లు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఈసారి దరఖాస్తుదారులకు కొన్ని కఠినమైన

మిగతా 2 లో..

# వందేళ్ల లక్ష్యంతో ‘విజన్-2047’

- పెట్టుబడిదారులకు రక్షణ కల్పిస్తాం
- ఫ్యూచర్ సిటీని ప్రపంచానికి అందిస్తాం
- 100 సంవత్సరాలకు ప్రణాళికలు సిద్ధం
- పెట్టుబడుల ఆకర్షణలో ముందున్న తెలంగాణ
- హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ
- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభం



**తెలంగాణ రాజధాని హైదరాబాద్ దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదని, ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే వందేళ్లను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నామని స్పష్టం చేశారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించారు. అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్కుతో పాటు, ‘మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ’ తయారీ విభాగాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.**

రంగారెడ్డి,జులై 3(సాక్ష్యం): హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉ ందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు

మిగతా 2 లో..

## తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త న్యాయమూర్తులు

సుప్రీంకోర్టు కొలీజియం నుంచి కీలక సిఫారసులు

తెలంగాణకు నలుగురు కొత్త జడ్జీల పేర్లు ఖరారు

హైదరాబాద్,జూలై3(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులలో కొత్త న్యాయమూర్తుల నియామకానికి మార్గం సుగమమైంది. ఇరు రాష్ట్రాల హైకోర్టులకు కలిపి మొత్తం ఐదుగురు కొత్త జడ్జీల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 2 లో..





## అసంతృప్త ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ

### మంత్రి పదవులు రానందుకు చింతవద్దని హితవు

హైదరాబాద్,జూలై3(సాక్ష్యం): రేవంత్ రెడ్డి కేబినెట్‌లో చోటు దక్కని అసంతృప్త ఎమ్మెల్యేలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు. గురువారం రాత్రి తాజ్ కృష్ణా హోటల్‌లో ఖర్గేను ఎమ్మెల్యేలు ప్రేమసాగర్ రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలు నాయక్ తదితరులు విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా తాము మంత్రి పదవులపై ఆశలు

మిగతా 2 లో..

# కొత్తగా 2.4 లక్షల రేషన్ కార్డులు

**11.30 లక్షల నూతన లబ్దిదారులు**

- కొత్త కార్డుల పంపిణీకి సర్వం సిద్ధం
- ఈనెల 14న తుంగతుర్తిలో ప్రారంభం
- ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై3(సాక్ష్యం): పేదలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తుంది. తాజాగా 4.76 లక్షల దరఖాస్తులకు ఆమోదం తెలిపింది. ఈనెల 14న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి కొత్త


మిగతా 2 లో..



## భారత రక్షణ రంగం పటిష్టం

సైనిక పరికరాల కొనుగోలుకు ఆమోదం

- రూ. 1.05 లక్షల కోట్లతో కొనుగోలు
- రక్షణ కొనుగోళ్ల మండలి భేటీలో నిర్ణయం



న్యూఢిల్లీ,జులై 3(సాక్ష్యం): భారత రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేసింది. సుమారు రూ. 1.05 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాలు, ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షతన ఉన్న రక్షణ కొనుగోళ్ల

మిగతా 2 లో..

## ఫార్ములా కేసులో ఎసిబి విచారణ

### హాజరైన అరవింద్ కుమార్

హైదరాబాద్,జూలై3(సాక్ష్యం): ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ గురువారం ఏసీబీ ఎదుట హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి మూడోసారి ఏసీబీ విచారణకు వచ్చారు . ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో నిధుల బదలాయింపులో అరవింద్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఏసీబీ గుర్తించింది.

మిగతా 3 లో..



## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం

ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు

భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు

ఆశ్చర్యపోయిన పార్లమెంట్ సభ్యులు



న్యూఢిల్లీ,జులై 3(సాక్ష్యం): భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని..

మిగతా 3 లో..

బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి

## అఖిలపక్షం

**ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బీజేపీ రావాలి**

**రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బీసీ నేతలు ఒత్తిడి తేవాలి**

**17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి**

**మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్**



హైదరాబాద్,జూలై3(సాక్ష్యం): బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్

మిగతా 3 లో..

# సంపాదకీయం

## పరిశ్రమల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిట్ జరగాలి

పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఇది ఒక్క పాశమైలారం గురించే కాదు... దేశమంతా ఇదే దుస్థితి నెలకొంది. ప్రధానంగా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు వ్యవహారం సద్దుమణిగాక పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రమాదాల్లో ఎంతమంది మరణించారో కూడా లెక్కలు తెలియడం లేదు. సరికదా తెలుసుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే పారిశ్రామిక వాడలు ఉన్న ప్రాంతాల్లో వంద పడకల బర్న్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అనుసరించేలా ఒత్తిడి తేవాలి. ఇప్పటికే పాశమైలారంనకు సంబంధించి అనేకమంది బాధితులు ఆస్పత్రి ముందు వచ్చి రోదిస్తున్నా..స్పందించడం లేదు. మావారు ఏమయ్యారన్న ప్రశ్నలకు సమాధానం రావడం లేదు. ప్రమాదం జరిగిన సోమవారం నాడు పరిశ్రమలోకి ఎంతమంది వెళ్లారనడానికి సరైన లెక్కలు లేవు. దీనికి కూడా కారణం ఉంది. మనుషులతో పాటు, రికార్డులు కూడా బుగ్గికావడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది తీవ్రంగా గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది. కొందరి గుర్తింపు భారంగా మారింది. డిఎన్ఎ టెస్టులు కూడా కష్టంగానే మారాయి. బూడిదకుప్పల నుంచి డిఎన్ఎ టెస్టు చేయడం సాధ్యం కావడం లేదని సమాచారం. ఇకపోతే ఉద్యోగానికి వెళ్లిన వారెంతమంది అన్నది ప్రాథమికంగా తేల్చాలి. అప్పుడే ఎంతమంది చనిపోయారన్నది తెలుస్తుంది. ఎందుకంటే నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు బూడిద కుప్పలుగా మారారు. డిఎన్ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన దుస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే తమవారు ఏరీ అని అడిగే వారి కుటుంబాలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం, అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంగా చెప్పుకోవాలి. హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపు ఏమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగుచూసిన పాపాన పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజిసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా గుర్తించి, కఠిన చర్యలకు ఉపక్రమించాలి. యాజమాన్యాలు అత్యాశతో రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడం తోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రతాపరమైన పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తు న్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని,యాజమాన్యా ల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన తీరు పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనం గా చూడాలి. కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని, సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. కార్మికుల సంక్షేమం ద్వారానే సంస్థలు బలపడాలి తప్ప, కార్మికులను పొట్టన పెట్టుకుని ముందుకు సాగాలన్న విధానాలకు పాతరేయాలి. ముందుగా తెలంగాణ, ఏపిల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టాలి. ఆయా పరిశ్రమల్లో నాణ్యతాపరమైన, భద్రతాపరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది విశ్లేషించాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలం.

# వందేళ్ల లక్ష్యంతో 'విజన్-2047'

మొదటిపేజీ తరువాయి..

మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు.మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్సల్టెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాం'అని సీఎం తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.




# అసంతృప్త ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ

మొదటిపేజీ తరువాయి..

పెట్టుకున్నామని పార్టీ అధినేత ఖర్గేకు వివరించారు. ఈ సందర్భంగా వారితో కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తుంది. ఆ క్రమంలో తొలుత ప్రేమ సాగర్ రావు.. ఖర్గేతో సమావేశమయ్యారు. కేబినెట్‌లో ఆయనకు చోటు కల్పించలేమంటూ ప్రేమ సాగర్ రావుకు ఖర్గే స్పష్టం చేశారు. అయితే చీఫ్ వీప్ హోదా కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ ఆఫర్‌ను ఆయన తిరస్కరించారు. అనంతరం అక్కడి నుంచి ప్రేమ సాగర్ రావు అలిగి వెళ్లిపోయారు. దీంతో ఆయనను బుజ్జగించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రంగంలోకి దిగారు. మరోవైపు రెడ్ల సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం ఉండక పోవచ్చని పలువురు ఎమ్మెల్యేలకు ఖర్గే స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. దీంతో మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి రామ్మోహన్ రావులు అసంతృప్తిగా బయటకి



వెళ్లిపోయారు. అలాగే మంత్రివర్గంలో సీనియర్లకు అవకాశం కల్పించాలని ఖర్గేను సుదర్శన్ రెడ్డి కోరారు. దీంతో ఆయనకు సైతం ఖర్గే సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ఇంకోవైపు బంజారాలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించమని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ.. కష్టపడితే అవకాశాలు ఉంటాయని బాలు నాయక్‌తో ఖర్గే తెలిపారు. ఇక తనకు ముందస్తు కార్యక్రమం కారణంగా.. ఈ సమావేశానికి రాలేక పోతున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పార్టీ సీనియర్లకు తెలిపారు. అయితే తనకు ఫోన్ కాల్ రాలేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వెల్లడించారు.ఇక ఖర్గేతో భేటీ అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఖర్గే తమకు సమయం ఇచ్చి.. మాట్లాడారన్నారు. ఒక్కొక్కరిని విడివిడిగా మాట్లాడారని చెప్పారు. తాము చెప్పిన మాటలు ఖర్గే శ్రద్ధగా విన్నారని తెలిపారు. ఉమ్మడి 10 జిల్లాకు ఒక మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. ఇచ్చిన జిల్లాకే మంత్రులు ఇస్తే బాగోదని తాము సూచన చేశామన్నారు. రాష్ట్ర జనాభాలో 45 శాతం జనాభా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రి పదవి ఇవ్వలేదని గుర్తు చేశామన్నారు. సగం స్టేట్‌కి ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని పరిస్థితిని ఖర్గేకు వివరించామన్నారు.

# కొత్తగా 2.4 లక్షల రేషన్ కార్డులు

మొదటిపేజీ తరువాయి..

రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభిస్తారని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 11.30 లక్షల మంది పేదలకు ప్రయోజనం కలగనుంది. రేషన్‌కార్డుల మంజూరుతో నిరుపేదలకు భారీగా లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలో ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సర్కారు సిద్ధమవుతోంది. ఈనెల 14



జరగనున్న సభలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీని ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు రేషన్‌కార్డు పత్రాలను అందిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా అందిస్తామని వెల్లడించారు. కొత్త రేషన్‌కార్డుల మంజూరుతోపాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్త సభ్యులనూ చేర్చారు. అటు కొత్త కార్డులు, ఇటు పాత కార్డుల్లో జోడింపుతో పేద కుటుంబాల సభ్యులు భారీ సంఖ్యలో రేషన్ పథకంలో లబ్ధిదారులయ్యారు.సీఎం తుంగతుర్తి సభ కంటే ముందే డైనమిక్ కీ రిజిస్టర్- డీకెఆర్‌లో కొత్త లబ్ధిదారుల పేర్లు నమోదు చేయనున్నారు. డీకేఆర్‌లో నమోదు ఐనవారికే రేషన్ లబ్ధి చేకూరుతుంది. ప్రభుత్వ క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రేషన్ కార్డుల్ని జారీ చేయాలని నిర్ణయించగా టెండర్ల ప్రక్రియలో ఓ సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ప్రస్తుతానికి పేపర్ రూపంలోనే ఈ రేషన్ కార్డు ఇవ్వనున్నారు. ఈ నిర్ణయంతో 6 నెలల్లో 41 లక్షల మందికి రేషన్ ప్రయోజనం కలిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2025 నుంచి కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేస్తోంది. మే 23 వరకు మంజూరు చేసినవి తాజాగా ఆమోదం తెలిపినవి కలిపి ఆరు నెలల్లో మొత్తం 41,11,357 లక్షల మందికి ప్రయోజనం కలగనుంది.

# తిరిగి ప్రారంభమైన అమెరికా స్టూడెంట్ వీసాలు

మొదటిపేజీ తరువాయి..

నిబంధనలతో పాటు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది. వీసా మంజూరు ప్రక్రియలో కీలక మార్పులు చేసినట్లు స్పష్టం చేసింది. అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మిగ్నాన్ హ్యూస్టన్ మాట్లాడుతూ... విద్యార్థి వీసా దరఖాస్తులు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఒక విషయాన్ని విద్యార్థులు స్పష్టంగా గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. "విద్యార్థులు ఏ ఉద్దేశంతో వీసా కోసం దరఖాస్తు చేసుకున్నారో, ఆ పని కోసమే దానిని ఉపయోగించుకోవాలి. అమెరికాకు వచ్చిన తర్వాత చదువును మధ్యలో వదిలేయడం లేదా క్యాంపస్‌లలో విధ్వంసానికి పాల్పడటం వంటి చర్యలను ఏమాత్రం సహించబోం" అని ఆమె స్పష్టం చేశారు. దేశ జాతీయ భద్రత, వలస చట్టాలను దృష్టిలో ఉంచుకునే తమ విధానాలు ఉంటాయని, అమెరికా ఇమిగ్రేషన్ వ్యవస్థ అత్యున్నత ప్రమాణాలతో కొనసాగేలా చూస్తామని ఆమె వివరించారు. ఈ నిబంధనలు కేవలం అమెరికా పౌరులకే కాకుండా, వారితో కలిసి చదువుకునే ఇతర దేశాల విద్యార్థుల భద్రతకు కూడా అవసరమని అన్నారు. సోషల్ మీడియా ఖాతాల పరిశీలన ప్రక్రియ (వెట్టింగ్ ప్రాసెస్) కోసం గత నెల రోజులుగా నిలిపివేసిన దరఖాస్తుల స్వీకరణను జూన్ 18 నుంచి తిరిగి ప్రారంభించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తమ అన్ని సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తప్పనిసరిగా 'పబ్లిక్ వ్యూ'లో ఉంచాలని ఆదేశించింది. ఈ నిబంధనను పాటించని వారి దరఖాస్తులను తిరస్కరించడమే కాకుండా, భవిష్యత్తులో వారు అమెరికాకు వచ్చే అవకాశాలను కూడా కోల్పోతారని తేల్చిచెప్పింది.మరోవైపు విద్యార్థి వీసాలకు కూడా నిర్దిష్ట కాలపరిమితి విధించాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయడం విదేశీ విద్యార్థుల్లో కొత్త ఆందోళనకు కారణమవుతోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే ఎఫ్-1, జె-1 వీసాలపై అమెరికాలో ఉంటున్న వారిపై ప్రత్యక్ష ప్రభావం పడుతుంది. దీని ప్రకారం వీసా గడువు ముగిసిన ప్రతిసారీ విద్యార్థులు పొడిగింపు కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ విభాగం సమీక్షలో ఉన్నాయి.

# గ్రూప్-1లో అవకతవకలపై పిటిషన్లు


మొదటిపేజీ తరువాయి..

పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరపున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

# భారత రక్షణ రంగం పటిష్టం

మొదటిపేజీ తరువాయి..

మండలి (డీఏసీ) గురువారం ఆమోదం తెలిపింది. ఈ కొనుగోళ్లన్నీ పూర్తిగా దేశీయ కంపెనీల నుంచే చేపట్టనుండటం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి పెద్ద ఊతంగా నిలవనుంది.ఈ సమావేశంలో త్రివిధ దళాల అవసరాల కోసం క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు (ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్స్), ఆర్మర్డ్



రికవరీ వాహనాలు, ఇంటిగ్రేటెడ్ కామన్ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి 10 కీలక ప్రతిపాదనలకు 'అవసర ఆమోదం' (%ఏఓఎన్%) లభించింది. వీటితో పాటు నౌకాదళం కోసం మైన్ కౌంటర్ మెజర్ వెస్సెల్స్, సూపర్ ర్యాపిడ్ గన్ మౌంట్ వంటి అత్యాధునిక పరికరాలను కూడా సేకరించనున్నారు. ఈ కొత్త ఆయుధాలు, వ్యవస్థల చేరికతో త్రివిధ దళాల కార్యాచరణ సామర్థ్యం మరింత పటిష్ఠం కానుందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

ఇటీవల కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సదస్సులో మాట్లాడిన రాజ్‌నాథ్ సింగ్, దేశీయ రక్షణ ఉత్పత్తులు రికార్డు స్థాయికి చేరాయని తెలిపారు. "పదేళ్ల క్రితం కేవలం రూ. 43,000 కోట్లుగా ఉన్న మన రక్షణ ఉత్పత్తి, ఇప్పుడు రూ. 1.46 లక్షల కోట్లను దాటింది. అదే విధంగా, రూ. 600-700 కోట్లుగా ఉన్న మన రక్షణ ఎగుమతులు నేడు రూ. 24,000 కోట్ల రికార్డును అధిగమించాయి" అని ఆయన వివరించారు. దేశ భద్రతకు, శ్రేయస్సుకు 'మేక్ ఇన్ ఇండియా' విధానం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రయాణంలో 16,000కు పైగా ఎంఎస్ఎంఈలు భాగస్వాములై లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని మంత్రి తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త న్యాయమూర్తులు

మొదటిపేజీ తరువాయి..


వివరాల్లోకి వెళితే, తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తుల పేర్లను కొలీజియం ప్రతిపాదించింది. వీరిలో సుద్దాల చలపతిరావు, గాడి ప్రవీణ్ కుమార్, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహిద్దీన్ ఉన్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా తుహిన్ కుమార్ పేరును సిఫారసు చేయడం జరిగింది.
జూన్ 2వ తేదీన జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఐదుగురి పేర్లను ఖరారు చేసి, వారి నియామకం కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులను పంపింది. కేంద్రం ఆమోదం తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వులతో వీరి నియామకాలు అధికారికంగా ఖరారు కానున్నాయి.



## వృథా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం

- తెలంగాణలో ప్రాజెక్టులను ఎన్నడూ వ్యతిరేకించలేదు
- దేవాదులతో ఎత్తిపోతలకు నేనే శ్రీకారం చుట్టా
- 200 టిఎంసిల వృథా జలాలో బనకచర్లకు ప్లాన్
- వృథా జలాలను వాడుకుంటే తెలుగు రాష్ట్రాలకు మేలు
- జగన్ కుత్సిత రాజకీయాలతో కలుషితం చేస్తున్నారు
- సింగయ్య మృతిలో కనీస మానవత్వం ప్రకటించని నేత
- మామిడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల విధానం
- కుప్పంలో మీడియా సమావేశంలో చంద్రబాబు

కుప్పం,జూలై3(సాక్ష్యం): తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉ ండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృథ్ధాగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి ద్వారా బనకచర్లకు పూనుకున్నా మని అన్నారు. ఇందులో ఎవరు కూడా విమర్శలకు పోవాల్సిన అవసరం లేదన్నారు. కుప్పం పర్యటనలో ఉన్న బాబు గురువారం మీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానెప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టత ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. వృథాగా సముద్రంలోకి పోయే వాటిలో 200 టీఎంసీలు వాడుకుంటే తెలుగు ప్రజలు బాగుపడతారు. నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా.. ఎవరికీ నష్టం లేదు. తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎప్పుడూ నేను వ్యతిరేకించలేదు. వ్యతిరేకించను కూడా అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు తీవ్ర వమిర్శలు గుప్పించారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని నిలదీశారు. కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడు తున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానేప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నా మని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమలో ఒకేసారి రూ.3,950 కోట్లు హంద్రీనీవాకు డబ్బులిచ్చాం. మైక్రో ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడీ ఇస్తున్నాం. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు వెళ్లాం. అయితే, వాణిజ్య పంటల్లో ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం మాది. గత ప్రభుత్వం ఒక్క బిడ్డకే అమ్మఒడి ఇచ్చింది. ఎంత మంది పిల్లలు ఉన్నా మేము తల్లికి వందనం ఇస్తున్నాం' అని సీఎం తెలిపారు. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం తమది అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఏడాది ఎన్నడూ లేనంతగా దిగుబడి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయంలో లాభాలు పెరుగుతాయి. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా మేం చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు కూడా వెళ్లాం. ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.



## పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా

హైదరాబాద్,జులై 3(సాక్ష్యం): ఎమ్మెల్సి కవిత ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసింది బిఆర్ఎస్ నేతగానా? జాగృతి నాయకురాలిగానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉ ద్యమం ఎక్కడ చేసిందని అన్నారు. పదేళ్ల పాటు బిసిలు గుర్తుకు రాలేదా అంటూ కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిందా? అని అన్నారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత ఉనికి కోసమే మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. పదేండ్లు బిసిలకు మాజీ సిఎం కెసిఆర్ ఏం చేశారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల రిజర్వేషన్లు తగ్గించింది కెసిఆర్ కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ లో కోవర్టులున్నారన్న ఎమ్మెల్యే అనిరుధ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

మొదటిపేజీ తరువాయి..

ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉ ందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు





చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు. 'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ఘనా పర్యటలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

## ఫార్ములా కేసులో ఎసిబి విచారణ

మొదటిపేజీ తరువాయి..

హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా పని చేస్తూ నిధులను మళ్లించినట్టుగా ఆరోపణలు ఉ న్నాయి. కేబినెట్ అనుమతి లేకుండా నిధులను బదిలాయించినందుకు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కూడా ఇప్పటికే రెండుసార్లు ఏసీబీ అధికారులు విచారించారు. జూన్ 16న కేటీఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తోంది. ఎఫ్ఈవో కంపెనీకి దాదాపు రూ.45 కోట్లు 71 లక్షల నగదును బదిలీ చేశారు. వాటికి సంబంధించే మూడోసారి అరవింద్ కుమార్‌ను విచారణకు పిలిచి ఏసీబీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. ప్రధానంగా క ఏబినేట్ అనుమతి లేకుండా నిధుల బదలాయింపుపై ప్రశ్నించినట్లు సమాచారం. హైదరాబాద్‌లో 2023లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ కోసం విదేశీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా సొమ్ము చెల్లించడం వల్ల ప్రభుత్వానికి రూ.54.88 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఏసీబీ కేసు నమోదు చేసింది. రేస్ నుంచి ఫార్ములా-ఈ ఆపరేషన్స్ తప్పుకొన్న అనంతరమూ నిధులు ఎందుకు విడుదల చేయాల్సి వచ్చిందనే కోణంలో ఆరా తీసింది. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకపోవడం.. మంత్రివర్గం ఆమోదం పొందకపోవడం.. తదుపరి మూడేళ్లపాటు రేస్‌ల నిర్వహణకు రూ.600 కోట్ల మేర చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకోవడాన్ని అంతర్గత విచారణలో ప్రభుత్వం తప్పుపట్టింది. ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకుండానే రూ.54.88 కోట్ల మేర చెల్లించడాన్ని తీవ్ర నేరంగా పరిగణించింది. దీనిపై ప్రస్తుతం ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. అయితే పురపాలక శాఖ మంత్రి హోదాలో కేటీఆర్ ఆదేశించడంతోనే తాము నిధులు విడుదల చేసినట్లు అప్పట్లో హెచ్ఎండీఏ కమిషనర్‌గా కొనసాగిన అర్వింద్‌కుమార్ ఇదివరకే ప్రభుత్వానికి లిఖితపూర్వక వాంగ్మూలం ఇవ్వడంతోపాటు ఏసీబీ విచారణలోనూ అంగీకరించారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు.
రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి- బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ను ఒక్క మాట కూడా అనలేదంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంమై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోను విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకొని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు.
ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.



## యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్థతే కారణం

హైదరాబాద్,జులై 3(సాక్ష్యం): రాష్ట్రంలో యూరియా కొరతకు ప్రభుత్వ అసమర్థతలే కారణమని బిజెపి ఎంపి డికె అరుణ మండిపడ్డారు. కొరతపై రైతుల్లో అపోహలు కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని డికె అరుణ అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన వల్లే ఏర్పడిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎక్కడా ఎరువుల కొరత లేకపోయినా, ఒక్క తెలంగాణలో మాత్రమే ఇలాంటి పరిస్థితులు ఎందుకు నెలకొన్నాయో చెప్పాలని అన్నారు. సరఫరా, నిల్వల ప్రణాళికలో వైఫల్యం వల్లే రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు సరఫరా, నిల్వల ప్రణాళికపై వైఫల్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఎరువుల విషయంలో రాష్ట్ర రైతులు ఎలాంటి అపోహలో పడొద్దని, ఈ రబీ సీజన్‌కు రాష్ట్రానికి అవసరమైన యూరియాను కంటే ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసిందన్నారు. రాష్ట్రానికి అవసరం 9.5 లక్షల మెట్రిక్ టన్నులైతే కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా పంపిందని గుర్తు చేశారు. ఇదే కాకుండా డీఏపీ, ఎన్‌పికెఎస్ వంటి అన్ని ఎరువులూ రాష్ట్ర అవసరానికి మించి పంపించా మన్నారు. డీఏపీ కోసం 1.47 లక్షల టన్నులు అవసరం ఉండగా, 1.72 లక్షల టన్నులు పంపించడమే దీనికి ఉదాహరణ అని అన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలను అంచనా వేసి అధికంగా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మార్క్‌ఫెడ్ దివాళా తీసిందని చెబుతూ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను రైతులపై మోపడం, కొన్ని కోఆపరేటివ్ సంఘాల్లో ఎరువులు నిల్వ వేసి బ్లాక్ మార్కెట్‌కు తిప్పడంపై ఆరోపణలు రావడం ఈ పరిస్థితికి నిదర్శనం. అసలు సమస్య రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. కానీ దాన్ని కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేయడం అనైతిక చర్యగా ఆమె అభివర్ణించారు. రైతుకు కేంద్ర ప్రభుత్వం ఒక్క యూరియా బస్తాకు రూ.2,236, డీఏపీ బస్తాకు రూ.2,422 సబ్సిడీ ఇస్తోంది. ఒక్క ఎకరా రైతుకు ఒక పంటకు రూ.9,31 6 విలువైన ఎరువుల సబ్సిడీ లభిస్తోందన్నారు. ఏడాదికి రెండు పంటలు పండిస్తే రూ.18,632. దీనికి తోడు పీఎం కిసాన్ ద్వారా రూ.6,000 కలిపి మొత్తంగా రూ.24,632 మద్దతు కేంద్రం అందిస్తోందని వెల్లడించారు. ఇంతటి మద్దతు అందిస్తున్న కేంద్రంపై తప్పుగా ఆరోపణలు చేయ డం, రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అసలు ఎరువుల కొరత అనేదే లేదు. రాష్ట్ర ప్రభుత్వం సప్లై చైన్‌లో వైఫ ల్యం, అవినీతి, చొరవలేని పాలన కారణంగా రైతులకి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మరోవైపు రూ.268కే ఇవ్వాల్సిన యూరి యాను అధిక ధరకు, రూ.1311కే ఇవ్వాల్సిన డీఏపీను అదనంగా ధర వసూలు చేస్తూ విక్రయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దోచుకుం టోందన్నారు. స్థానిక ఎన్నికలు జరపలేకపోయిన కారణంగా ఆర్థిక సంఘం నిధులు కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ఇచ్చిన ఎరువులను కూడా సమర్థంగా పంపిణీ చేయలేక రైతులను ఇబ్బందుల్లో పడేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా గత 10 ఏళ్లలో రూ.12.5 లక్షల కోట్ల ఫెర్టిలైజర్ సబ్సిడీ ఖర్చు చేసిందన్నారు.

# గురు పౌర్ణమి వేడుకల కరపత్రం ఆవిష్కరణ

## దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు

కోదాడ జులై 3 (సాక్ష్యం)

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయిబాబా దేవాలయంలో ఈనెల 10వ తేదీన నిర్వహించే గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి వేడుకలు దేవాలయంలో అంగరంగ వైభవంగా 9, 10 వ తేదీలు





రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ ఉదయం ఐదు గంటలకు కాగడ హారతి, 5:30 నుండి 6:30 వరకు స్వామివారికి ఆవుపాలు, చందన అభిషేకం కార్యక్రమం. ఏడు గంటలకి అలంకార దర్శనం, 11 గంటలకు గురుపూజ కార్యక్రమం, 12 గంటలకు మధ్యాహ్నం హారతి, 12 గంటల 30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి , ఏడు గంటలకి పల్లకి సేవ, ఎనిమిది గంటలకి శేష హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. దాతలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నర్రా వెంకటేశ్వరరావు, రామచంద్రరావు, ఏదులాపురం శ్రీనివాసరావు, శరబయ్య, కోళ్లూరి రామారావు, శేషు, సుబ్బారావు,ప్రగడ వెంకటేశ్వరరావు, బట్టు కోటేశ్వరరావు, పూర్ణ, నారాయణరావు, ఈదర వెంకటేశ్వరరావు, శ్రీను, బాలయ్య, అర్చకులు సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా బీసీ గురుకులాల ఆర్ సి ఓ గా బీసీ అధికారిని నియమించాలి

మిర్యాలగూడ డివిజన్ జూలై 03 (సాక్ష్యం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకులాల సెక్రెటరీ బడుగుల సైదులు కి బీసీ విద్యార్థి, యువజనసంఘాల ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మరియు బీసీ యువజన సంఘం రాష్ట్ర



వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోకులు మాట్లాడుతూ ప్రస్తుత ఆర్సిఓ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఆఫీసుకు రాకుండా సామాన్య ప్రజలు ఆఫీసుకు వస్తే కలవకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అదేవిధంగా బీసీ గురుకుల సొసైటీలో రాష్ట్రవ్యాప్తంగా నియమించిన కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ రెగ్యులర్ ఉద్యోగాలలో రోస్టర్ పద్ధతిని పాటించకుండా బీసీ అభ్యర్థులకు దక్కాల్సిన వాటా దక్కకుండా అన్యాయం జరిగిందని సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే అక్రమంగా నియమించబడ్డ రిజర్వేషన్ కు మించి నియమించబడ్డ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించాలని బీసీ అభ్యర్థులకు న్యాయం చేయాలని సెక్రటరీని కోరారు. తక్షణమే నల్గొండ జిల్లా ఆర్ సి ఓ ని తొలగించి కొత్త ఆర్ సి ఓ గా బీసీ వ్యక్తిని నియమించాలని సెక్రెటరీ ని కోరారు అందుకు సెక్రటరీ స్పందించి న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిల్ల సతీష్, చిలకల మురళి, చిమట రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహనరంగా జయంతిని విజయవంతం చేయాలి

## నిమ్మకాయల ప్రవీణ్ నాయుడు

మిర్యాలగూడ డివిజన్ జూలై 03 (సాక్ష్యం న్యూస్):

పేదల ఆరాధ్య దైవం బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా నేడు మన మిర్యాలగూడ లో ఉదయం 10 గంటలకు రాఘవ థియేటర్ ఎదురుగ వంగవీటి రంగా జయంతి ఉత్సవం జరుపబడును. కావున బీసీ, ఎస్సి ,ఎస్టీ, మైనారిటీ సంఘాల నాయకులు, బీసీ యువకులు , రాజకీయ నాయకులు, అందరు వచ్చి ఈ కార్యక్రమంని విజయవంతం చేయవలసిందిగా కోరారు.



# విద్యార్థుల నమోదు శాతం పెరగాలి

## గణిత టీచర్ గా మారిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 3 జులై:

విద్యార్థులను నమోదు శాతం పెంచాలని విద్యార్థుల భవిష్యత్ ప్రగతికి మార్గదర్శనం చేయడం వంటి పనులు ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన బాధ్యతలలో భాగమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు గురువారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి వసతులు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. 9వ తరగతి విద్యార్థులతో గణిత టీచర్ గా మారి గణిత పాఠాలు బోధించారు. దాదాపు మెలకువలు నేర్పిస్తూ గణితం లో ఉన్న సిద్ధాంతాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధిస్తూనే విద్యార్థులకు బోధించారు.విద్యార్థులలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు



30 నిమిషాల పాటు గణితం ను ఎలా నేర్చుకోవాలి? ఎలా ఒడిసి పట్టాలి అని సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను చెప్పలేని సమాధానాలను స్వయంగా మంచి ప్రోత్సాహాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంక్షేమ కోసం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ యూనిఫామ్, టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ అందిస్తున్నామన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని విద్యార్థులు సంతృప్తితో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సభ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 3 (సాక్ష్యం న్యూస్):

శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ , డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి కలగకుండా నీడ ఉండేలా హ్యాంగర్స్ ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు, చేయాలని అన్నారు. తదుపరి ఎమ్మెల్యే నివాసం నందు అధికారులతో బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ చాల ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో





ఈ నెల 06న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గనికి విచ్చేస్తున్న సందర్భంగా గురువారం సభ ఏర్పాట్లను మహబూబాబాద్ భరత్ చందర్ రెడ్డి, డీఎస్పీ, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ..సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్ ని నియంత్రించాలని పార్కింగ్ స్థలాలకి అప్రోచ్ రోడ్లు శనివారంలోగా పూర్తి సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అధికారులకు పలుసూచనలు చేసారు. ప్రజలకు మజ్జిగ, చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు.పోలీసు జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అభ్యాసన నైపుణ్యాలు, పర్యావరణంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

## అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జులై 3 (సాక్ష్యం న్యూస్):

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకు గుర్తుగా కలెక్టర్ ఒక మొక్కను నాటినారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం వేగంగా చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి పిల్లలకు





అప్పర్ ప్రైమర్ స్కూల్, బ్రాహ్మణపల్లి, (లక్ష్మీపురం), మండల ప్రజా పరిషత్ స్కూల్ కొమ్ముగూడెం లలోని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల ఆవరణంలో సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు, ఈ సందర్శనలో విద్యార్థుల హాజరు, అభ్యాసన సామర్థ్యాలు, తరగతి గదుల్లో బోధనా పరిస్థితులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. విద్యార్థుల పఠనాభివృద్ధికి పాఠశాలలు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అభినందించారు. ప్రత్యేకంగా కొమ్ముగూడెం ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దడం జరుగుతుందని, అనేక సౌకర్యాలు కల్పిస్తూ అత్యుత్తమ సాంకేతిక విద్య బోధనలు అందించడం కోసం విద్యాశాఖను బలోపేతం చేస్తుందని అన్నారు, "పిల్లల అభ్యాసన ప్రమాణాలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం కలిసి పనిచేయాలి అని పాఠశాలలు ఉత్తమ పాఠశాలలుగా మారాలంటే ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం" అని ప్రభుత్వ విద్యా సంస్థలలో తమ పిల్లలను చేర్పించాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు ,అదనపు తరగతి గదుల అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు ప్రభుత్వ సూచించిన మోనో ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, జిల్లా విద్యాశాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులలో తగిన నైపుణ్యాలు, విలువలు, భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ అప్పారావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీత్ల భవాని పండుగ ఘనంగా జరుపుకోవాలి

## గిరిజన సామాజిక విద్యా వేత్త..జాటోత్ సాయి కృష్ణ

సాక్ష్యం న్యూస్ జులై 03 తొర్రూరు ప్రతినిధి



గిరిజనుల ఆరాధ్య దైవమైన సీత్ల భవాని అమ్మవారి పూజలు ఘనంగా జరుపుకోవాలని గిరిజన సామాజిక విద్యా వేత్త జాటోత్ సాయి కృష్ణ ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.వారు తెలిసిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంజారాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జులై మాసములో ఎనిమిదవ తారీకు జరుపుకునే సప్త భవానీలుగా కొలువుదీరిన కాళికా భవానిమాత,తుల్జా భవానిమాత, మ్యారమ యాడి,సీత్ల యాడి,హింగాజ్ యాడి,మంత్రాలు యాడి, ద్వార్అంగల్ యాడి అనే అమ్మవారి పండగలు కనువిందులు గొలిపేలా నిర్వహించు పండుగలలో ముఖ్యంగా పేరొందిన సీత్ల భవాని అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహిస్తారని అమ్మవారి మీద నమ్మకంతో వర్షాలు పడాలని,పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని,గోవులు పశువులు ఆరోగ్యంగా ఉండాలని,పిల్ల పాపాలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని ప్రతి సంవత్సరం మాదిరిగానే బంజారా సోదరీ సోదరమణులు బంజారా వేషధారణలో ఆటపాటలతో పసుపు కుంకుమ పాలాభిషేకాలతో,భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుం టారని తెలిపారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవ్ ప్లాస్టిక్ పై అవగాహన

నారాయణఖేడ్ జులై 03( సాక్ష్యం న్యూస్ )

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్ తెలిపారు. నా రా య ం ణ ఖే డ్ పట్టణంలోని వ్యాపార వాణిజ్య దుకాణ సముదాయాల్లో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్



కవర్లకు ప్రత్యామ్నాయంగా రూపొందించిన కవర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ రాజ్ కుమార్, క్లబ్ సభ్యులు చంద్రశేఖర్ , రవికుమార్, యూసుఫ్ పాల్గొన్నారు.

# నంగార భేరి 28వ వార్షికోత్సవ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జులై 3 (సాక్ష్యంన్యూస్):

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం హాల్, నందు (ఎల్ హెచ్ పి ఎస్ )జిల్లా కమిటి ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి (నంగార భేరి) 28వ వార్షికోత్సవ సభలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్. ఆనాడు సంఘం చేసిన పోరాటాల ఫలితంగా, లంబాడి సామాజికవర్గానికి నేడు సమాజంలో ప్రత్యేక గుర్తింపు, ఆత్మగౌరవం, హక్కులు కల్పించబడ్డాయి. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా గుర్తించి, అమలు చేసుకోవడంలో సంఘం సఫలీకృతం అయింది. భారత దేశ వ్యాప్తంగా ఒకే భాషను, సంస్కృతిని కలిగివున్న గోర్బోలి బంజార భాషను 8వ షెడ్యూల్లో చేర్పించాలని, మన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణం చేయించి పంపిచడంలో బెల్లయ్య నాయక్ ఎంతో కృషి చేశారు. కేంద్రదప్రభుత్వం తక్షణమే 8వ షెడ్యూల్లో గోర్భోళి భాషను చేర్పించాలని అన్ని సంఘం డిమాండ్ చేస్తుంది. భారత పౌరులైన మనందరికి రక్షణగా వున్నా భారత రాజ్యాంగాన్ని





సవరించే కుట్రలను తిప్పికొట్టి దానిని కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉంది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు, సంఘ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములు కాపాడాలని బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి

చౌటుప్పల్ జూలై 03 (సాక్ష్యం )

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ భూములలో,వలిగొండ రోడ్డు నాలా లో బోరు వేసి అక్రమ నిర్మానాలు నిలిపివేయాలని కోరుతూ గురువారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం



అందజేశారు.ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ వలిగొండ రోడ్డు లోని నాలా గతం లో కూడా నిర్మానాలు చేపట్ట గా గత కలెక్టర్ ఆదేశాల మేరకు తొలిగించారని ప్రస్తుతం మళ్ళీ ఆక్రమణదారులు కబ్జా చేసి అక్రమం గా నిర్మానాలు చేపడుతున్నారన్నారు.వాణాకాలం లో అధిక వర్షపాతం నమోదవుతే ఊ ర చెరువు నుండి వచ్చే నీరు బయటకు వెళ్లకుండా బ్యాక్ వాటర్ పెరిగి చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని తక్షణమే అక్రమ అభిమానాలను నిలిపివేయాలన్నారు. అలాగే చౌటుప్పల్ ఫైర్ స్టేషన్ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు అండదండలతో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి బోర్ వేయడం జరిగిందని ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మానాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకొవాలని వినతి పత్రం లో కోరారు.ఈ కార్యక్రమం లో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, దూడల భిక్షం గాచిడ్, రమణ గోని శంకరయ్య, కంచర్ల గోవర్ధన్ రెడ్డి , పోలోజు శ్రీధర్ బాబు, ఉబ్బు బిక్షపతి, కట్ట కృష్ణ, కాసుల వెంకటేశం, గోశిక పురుషోత్తం, వనం ధనంజయ, కడారి ఐలయ్య, ఉష్కాగుల నాగరాజు, పబ్బు వంశీ, గుండబోయిన వేణు, ఓరగంటి భానుప్రకాష్, కానుగు శేఖర్, ఇటుకల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలి

### మున్సిపల్ కమిషనర్ వెంకటరాంరెడ్డి

చౌటుప్పల్ జూలై 03 (సాక్ష్యం ) :

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత భావిభారత పౌరులుగా విద్యార్థులపై ఉందని,పర్యావరణాన్ని పరిరక్షించెందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే




దినోత్సవం పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులు, పట్టణంలోని ట్రినిటీ విద్యార్థుల భాగస్వామ్యం తో పుర వీధులపై ర్యాలీ నిర్వహించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేయాలని అందరూ బట్ట సంచులు వాడి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. భావి భారత పౌరులుగా ప్లాస్టిక్ నిషేధం పై కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ టి. రఘుపతి, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, టి ఎం సి కవిత, పారిశుద్ధ కార్మికులు, త్రినిటీ పాఠశాలల చైర్మన్ కృష్ణారావు ప్రిన్సిపల్ మంజుల, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీపీఐ చౌటుప్పల్ మండల 7 వ మహాసభ ను జయప్రదం చేయండి

### - బచ్చనగోని గాలయ్య

చౌటుప్పల్ జులై 03 (సాక్ష్యం)

ఈ నెల 13వ తేదీన చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించే సిపిఐ చౌటుప్పల్ మండల 7వ మహాసభకు పార్టీ కార్యకర్తలు,నాయకులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని పైలాన్ పార్క్ ఆవరణలో మహాసభ కరపత్రాల ఆవిష్కరణ చేశారు.. అనంతరం గాలయ్య మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని,అనేక ప్రజాపోరాటాలు త్యాగాలు చేసి ఎన్నో ఒడిదుకులను ఎదుర్కొని నిలబడ్డ పార్టీ సిపిఐ అన్నారు.ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు పార్టీలకు అతీతంగా పనిచేయాలని, అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులను మంజూరు చేయాలని అన్నారు.చౌటుప్పల్ మండలం లో ఉన్న ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు నిర్వహిస్తమన్నారు.ఈ కార్యక్రమంలో %ంజూఅఎ% రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, ఉడుత రామలింగం, %ూూఖీ% జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నరసింహ, బద్దుల సుధాకర్, బోయ మంకులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర

### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

శ్రీనగర్,జూలై3(సాక్ష్యం):

కశ్మీర్ హిమాలయ పర్వతాల్లో మంచులింగం రూపంలో కొలువైన శివుడ్ని భక్తులు దర్శించుకునేందుకు కట్టుదిట్టమైన భద్రత మధ్య అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. యాత్ర మారాల్లో గగనతలంపై నుంచి కూడా పర్యవేక్షణ సాగుతోంది. 38 రోజుల పాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 9 నాటికి పూర్తవుతుంది. 3880 మీటర్ల ఎత్తులో ఉండే గుహలో ఉన్న ఈ క్షేత్రానికి గురువారం మొదటి బ్యాచ్ భక్తులు బల్తాల్, నున్‌వాన్ శిబిరాల నుంచి బయలుదేరారు.అనంతనాగ్ లోని పహల్గాం లో నున్‌వాల్ శిబిరం నుంచి 48 కిమీ రూటు నుంచి, సెంట్రల్ కశ్మీర్ లోని గండెర్‌బాల్ సోనామార్గ్ ఏరియా14 కిమీ బల్తాల్ రూటు నుంచి గురువారం తెల్లవారు జామున బయలుదేరారు. యాత్రికులు 'భంభం బోలే.. హరహరమహాదేవ్' నినాదాలతో ముందుకు సాగారు. ముందుగా భరించలేని వాతావరణంలో కష్టతరమైన మార్గం ఉన్నా వారి ముఖాల్లో ఆనందం తొంగి చూసింది. యాత్రికులు తమకు కట్టుదిట్టమైన భద్రత, ఇతర సౌకర్యాలు



కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు. యాత్రికులతోపాటు కేంద్ర మంత్రి శోభ కరండ్లజే కూడా బల్తాల్ రూటులో బయలుదేరారు. బుధవారం జమ్మూ లోని భగవతి నగర్ శిబిరం నుంచి మొదటి బ్యాచ్ 5892 మంది యాత్రికులు బయలుదేరారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. యాత్రికులు మధ్యాహ్నం కశ్మీర్ లోయకు చేరుకోగానే అధికారవర్గాలు, స్థానికులనుంచి వారికి ఘనమైన స్వాగతం లభించింది. గత ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడిలో 22 మంది తుపాకీ కాల్పులకు బలైపోయిన దుర్ఘటన దృష్ట్యా భక్తులకు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఉండేందుకు గట్టిభద్రతా ఏర్పాట్లు జరిగాయి. పోలీస్, పారామిలిటరీ విభాగాల నుంచి వేలాది మంది భద్రత సిబ్బందిని నియమించారు.

## అమెరికా ఆంక్షలపై అధ్యయనం

### లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నాం

### వాషింగ్టన్ మీడియా సమావేశంలో జైశంకర్

వాషింగ్టన్,జూలై3 :

రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్



బస్టర్' జారవిదుస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వాషింగ్టన్‌లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. 'మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలని పేర్కొన్నారు. క్వాడ్ సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ,తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జటిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లిండ్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధం వలే ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించ నున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్- అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ జైశంకర్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

## వ్యాక్సిన్‌లపై సిద్దరామయ్య వ్యాఖ్యలు అసత్యం

### వ్యాక్సిన్లు లక్షలమంది ప్రాణాలను నిలబెట్టాయి

### బయోకాన్ చీఫ్ కిరణ్ మంజుదార్ షా

న్యూఢిల్లీ,జూలై3 :

హసన్ జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం లక్షల మంది ప్రాణాలను కాపాడాయి. ప్రజలపై దుష్పరిణామాలు సంభవించిన కేసులు చాలా అరుదుగా చోటుచేసుకున్నాయి. ఈ వ్యాక్సిన్లపై జాతీయ రోగ నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) అధ్యయనాలు వెల్లడించినట్లు వివరించింది. అయితే గత నెలలో హసన్ జిల్లాలో గుండెపోటుతో 20 మందికి పైగా




సిద్ధరామయ్య వ్యక్తంచేసిన అనుమానాలను తాజాగా బయోకాన్ చీఫ్ కిరణ్ మంజుదార్ షా తోసిపుచ్చారు. సిద్ధరామయ్య వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. సిద్ధరామయ్య అనుమానాలను తోసిపుచ్చిన ఆమె.. సీఎం వ్యాఖ్యలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయన్నారు. 'భారత్‌లో అభివృద్ధి చేసిన కొవిడ్-19 వ్యాక్సిన్‌లు అత్యవసర వినియోగ అధికార చట్టం కింద ఆమోదించడం జరిగింది. భద్రత, సమర్థత కోసం ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగానే ఇది తయారైంది. ఈ వ్యాక్సిన్‌లపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయొద్దని కూడా సూచించారు. ఇవి నిందలు వేయడం మానేసి దాని అభివృద్ధి వెనక ఉన్న సైన్స్‌ను గుర్తించడం చాలా ముఖ్యం అని ఆమె తెలిపారు. ఇదిలాఉండగా.. యువత ఆకస్మిక మరణాలకు జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే కారణం తప్ప, కొవిడ్ వ్యాక్సిన్ కాదని బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టంచేసింది. భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), దిల్లీ ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనాల్లో ఈ విషయం తేలిందని పేర్కొంది. దేశీయంగా తయారైన కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తున్నాయని, తీవ్ర దుష్పరిణామాలు సంభవించిన ఉదంతాలు అత్యంత అరుదుగా కనిపించాయని ఐసీఎంఆర్, మరణించడం పై సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మరణాలకు కచ్చితమైన కారణాన్ని గుర్తించి పరిష్కారాలు కనుగొనేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పది రోజుల్లో దీనిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొవిడ్ వ్యాక్సిన్లను ప్రజలకు తొందరపాటుగా ఆమోదించడం, పంపిణీ చేయడం కూడా మరణాలకు కారణం కావొచ్చని అనుమానం వ్యక్తంచేశారు. ఇటీవల పలు అధ్యయనాలు ఈ వ్యాక్సిన్లతో గుండెపోటు పెరుగుదలకు కారణమవుతాయని వెల్లడించాయన్నారు. దీనిపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని కమిటీని ఆదేశించినట్లు తెలిపారు.

## కమలాపూర్ లో వ్యక్తి దారుణ హత్య

నారాయణఖేడ్ పెద్ద శంకరంపేట జులై 03( సాక్ష్యం న్యూస్ )

వ్యక్తి దారుణ హత్య కు గురైన సంఘటన పెద్ద శంకరంపేట మండలము కమలాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.. గ్రామస్తులు. పోలీసుల కథనం ప్రకారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన తోట సుధాకర్, (45) ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఇంటి



ఆరుబయట నిద్రించగా గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి తోట సుధాకర్ పై దాడి చేయడంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు గురువారం ఉదయమే సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ అల్లాదుర్గం సీఐ రేణుక పెద్ద శంకరంపేట. అల్లాదుర్గం ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి. శంకర్ స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. జాగిలాలు. క్లూస్ టీంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

మృతునికి భార్య ఇటీవలే మరణించగా ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు.

## మల్లికార్జున నగర్ లో దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న యు.ఎల్.సి. సమస్య లను పరిష్కరించాలని కలెక్టర్ కు ఎమ్మెల్యే వినత

మల్కాజ్గిరి జూలై 03 (సాక్ష్యం న్యూస్)

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న యు ఎల్ సి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ లు గురువారం మల్లికార్జున నగర్ కాలనీ వాసులతో



కలిసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మల్లికార్జున నగర్ లో నెలకొన్న యు ఎల్ సి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలో సమస్య పరిష్కారానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్ కుమార్, మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటయ్య, అచ్యుతారావు, గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పిరమిడ్ ధ్యాన క్షేత్రంలో నీటి సౌకర్యం ఏర్పాటు

ఆర్మూరు సాక్ష్యం న్యూస్ జూలై 03:

ఆర్మూర్ పట్టణంలోని ప్రముఖనవనాథ సిద్దుల గుట్టపై గల పిరమిడ్ ధ్యానమందిరము లో గురువారం నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి ప్రత్యేక చొరవతో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి తో సిద్దులగుట్ట ఆలయ కమిటీ సభ్యులతో చర్చించి నీటి సౌకర్యం ఏర్పాటు చేయడం పట్ల ధ్యానానికి వచ్చే వారు ఆనందం వ్యక్తం చేశారు.



బంధువుల సౌకర్యార్థం కొరకు నీటి సౌకర్యాన్ని కల్పించి, సిద్దులగుట్ట ఆలయ కమిటీ సభ్యులు జిమ్మి రవి, బట్టు శంకర్ తో కలిసి పిరమిడ్ మాస్టర్ల సమక్షంలో పూజా కార్యక్రమం నిర్వహించి నీటి సౌకర్యాన్ని పిరమిడ్ వద్దకు అందించడం జరిగింది. అతి త్వరలోనే ధ్యాన బంధువుల సౌకర్యార్థం వంటశాల, డైనింగ్ హాల్, కిచెన్ నిర్మించడం జరుగుతుందని మూత్రశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి ఒడ్డెన్న యాదవ్, పిరమిడ్ మాస్టర్లు అంకాపూర్ ప్రశాంత్ రెడ్డి, ఆర్మూర్ కృష్ణ మదనపల్లి గ్రామ ధ్యాన బంధువులు పాల్గొన్నారు.

## ఉడా వివాదాస్పద భూముల్లో రైతుల నిరసన

విశాఖపట్టణం,జూలై3(సాక్ష్యం): వేపగుంటలో ఉన్న ఉడా వివాదాస్పద భూముల్లో స్థానిక రైతులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు 50 సంవత్సరాలుగా ఈ భూమి సమస్య పరిష్కారం కావడం లేదని వాపోయారు. మా స్థలంలో మేము మొక్కలు వేస్తే.. ఉడా వారు వచ్చి మొక్కలను తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో మా తాతలుకు వాళ్ళకు ఏదో అగ్రిమెంట్ జరిగిందని చెప్తున్నారని.. కానీ మాకు అయితే ఎటువంటి నష్టపరహారం రాలేదన్నారు. ఇక్కడ ఈ సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్న కానీ ఇక్కడ అభివృద్ధి జరగలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కారం చూపాలని కోరారు.

## టిటిడి అక్రమాలపై చంద్రబాబుకు లేఖ రాస్తా: లక్ష్మణ్

తిరుమల,జూలై3(సాక్ష్యం): గత జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమలలో చాలా అక్రమాలు జరిగాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఆరోపించారు. గతంలో ఉన్న టీటీడీ పాలకమండళ్లు భారీగా అవినీతి, అక్రమాలకు పాల్పడాయని విమర్శించారు. గురువారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో వెంకటేశ్వర స్వామివారిని లక్ష్మణ్ దర్శించుకున్నారు. అనంతరం లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేశారు. స్వామి వారి లడ్డూలో జరిగిన కల్తీ భక్తులను ఆందోళనకు గురిచేసిందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో తిరుమలలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తానని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## ఉగ్రలింకులపై లోతుగా దర్యాప్తు

### జగన్‌కు జడ్ ప్లస్ భద్రత ఇప్పటికే ఉంది
### హోంమంత్రి వంగలపూడి అనిత

విజయనగరం,జులై 3(సాక్ష్యం): జగన్‌కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పిస్తున్నా తనకు జెడ్ ప్లస్ పద్ధతి కల్పించాలని అడగటం దారుణమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జగన్‌ను మించిన దగాకోరు ఈ దేశంలో ఎవరూ లేరని.. ఆయన పక్కనున్న సత్తిబాబు ఇంకా పెద్ద దగాకోరంటూ హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయనగరం, అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఉగ్ర లింకులు బయటపడటంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ రెండు జిల్లాల్లో ఉగ్రలింకులు బయటపడటానికి గత ప్రభుత్వ ఉదాసీన వైఖరే కారణమని ఆరోపించారు. ఉగ్ర లింకుల కేసులో అరెస్ట్ అయిన సిరాజ్ తండ్రి పోలీస్ శాఖలో ఉండటం వల్ల దర్యాప్తు మరింత లోతుగా జరుగుతోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా గంజాయి నియంత్రణపై సమీక్షా సమావేశం జరిపిన ఆధారాలు లేవన్నారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం గంజాయి పండించే రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి కలిగించేలా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు నేపథ్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగి విచారణను ముమ్మరం చేశాయి. అరెస్ట్ అయిన ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిక్ భార్య సైరా బాను, మహమ్మద్ అలీ భార్య షమీమ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని విచారించారు. అలాగే ఉగ్రవాది మహమ్మద్ అలీ వరుసకు సోదరుడు మహబూబ్ బాషా బావమరిది జమాల్‌నూ కాప్స్ అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ఉగ్రవాదుల భార్యలను పోలీసులు రాయచోటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపర్చారు. ఇరువురికీ 14 రోజులు రిమాండ్ విధించింది న్యాయస్థానం. దీంతో వారిని పోలీసులు రాయచోటి సబ్‌జైలుకు తరలించారు.

## చేపల వేటలో విషాదం

### యువకుడిని లాక్కెళ్లిన భారీ చేప

అనకాపల్లి,జూలై3(సాక్ష్యం): చేపల వేట విషాదం మిగిల్చింది. భారీ చేప ఒకటి యువకుడిని లాక్కెళ్లింది. దీంతో అతడి కోసం గాలించినా లాభం లేకుండా పోయింది. నసముద్రంలో చేపలవేటకు వెళ్లిన ఆ యువకుడు భారీ చేపను చేజిక్కించుకునే యత్నంలో ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి గల్లంతయ్యారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకకు చెందిన చోడపల్లి యర్రయ్య (26).. ఆయన తమ్ముడు కొర్లయ్య, వాసుపల్లి యల్లాజి, గనగళ్ల అప్పలరాజులు బుధవారం తెల్లవారుజామున సముద్రంలో చేపలవేటకు వెళ్లారు. తీరానికి దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో వేట సాగిస్తుండగా.. గేలానికి సుమారు 100 కిలోల బరువుండే కొమ్ముకోనాం చేప చిక్కింది. దాన్ని యర్రయ్య తాడుతో బోటులోకి లాగే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో చేప యర్రయ్యను బలంగా నీటి లోపలికి లాక్కెళ్లిపోయింది. కళ్లముందే యర్రయ్య గల్లంతు కావడంతో కన్నీటిపర్యంతమైన ఆయన సోదరుడు కొర్లయ్య గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు పడవల్లో సాయంత్రం వరకు గాలించినా యువకుడి ఆచూకీ తెలియరాలేదు. దీంతో పూడిమడక గ్రామంలో విషాదం నెలకొంది. తల్లి కోదండమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు.

# అనుమానాలు నివృత్తిచేయండి

- ఈవీఎంలపై అనేక అనుమానాలు ఉన్నాయి
- 2024 ఎన్నికలపై అనుమానాలు నివృత్తిచేయండి
- వచ్చే ఎన్నికలు బ్యాలెట్ పద్దతిలో నిర్వహించండి
- ఈసీని కలిసి అనుమానాలు వెల్లడించిన వైకాపా నేతలు

న్యూఢిల్లీ,జూలై3(సాక్ష్యం): 2024 ఎన్నికల్లో ఈవీఎంలపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని, రానున్న ఎన్నికలు బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘంను వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కోరారు. ఎన్నికల నిర్వహణపై ఈసీ పునరాలోచించాలన్నారు. సాయంత్రం 6 తర్వాత ఏపీలోని ఎన్నో నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరిగిందని, నాలుగు కోట్ల ఓట్లలో 51 లక్షల ఓట్లు సాయంత్రం 7 తర్వాతే పోలయ్యాయన్నారు. సాయంత్రం 6 తర్వాత పెరిగిన ఓట్లపై ఈసీని విచారణ అడిగాం అని వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. ఈవీఎంలపై అనుమానాలను వ్యక్తం చేస్తూ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డిలు ఈసీని కలిశారు. ఈసీ సమావేశం అనంతరం ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'ఈవీఎంలపై ఎన్నో అనుమానాలు ఉన్నాయి. రానున్న ఎన్నికలు బ్యాలెట్ విధానంలోనే నిర్వహించాలి. కేంద్ర



ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణపై పునరాలోచించాలి. ఎన్నికల సంఘం పిలుపు మేరకు ఎన్నికల నిర్వహణ, ఈవీఎంలు, ఓటర్ లిస్టుల విషయంలో చర్చ జరిగింది. 2024 ఎన్నికలకు సంబంధించి అనుమానాల నివృత్తిపై సమావేశం నిర్వహించాం. 2024 ఎన్నికల్లో ఈవీఎంల తీరుపై అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయాలని కోరాం. ఈవీఎంలకు, వీవీప్యాట్‌లను కంపారిజన్ చేయమని అడిగాం. బ్యాటరీ చార్జింగ్ విషయంలో కూడా మా అనుమానాలను అడిగాం. పోలింగ్ మొదలైనప్పటి నుంచి చివరి వరకు బ్యాటరీ చార్జింగ్‌లో మార్పులను కూడా ప్రశ్నించాం. సాయంత్రం 6 తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరిగింది. నాలుగు కోట్ల ఓట్లలో 51 లక్షల ఓట్లు సాయంత్రం 7 తర్వాతే పోలయ్యాయి. సాయంత్రం 6 తర్వాత పెరిగిన ఓట్లపై విచారణ అడిగాం. వీవీప్యాట్‌ల విషయంలో కౌంటింగ్ చేయడానికి వీలులేదని ఎన్నికల సంఘం నిర్బంధంగా చెబుతోంది. బ్యాటరీ చార్జింగ్ విషయంలో రీఛార్జిబుల్ బ్యాటరీలు అని చెప్పారు. ఎక్కువ శాతం పెరిగిన ఓట్లపై పరిశీలిస్తామని ఎన్నికల అధికారులు చెప్పారని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్ సంఖ్య గణనీయంగా పెరిగింది. రాయచోటి నియోజకవర్గంలో ఓట్ల సంఖ్య పెరిగింది. ఓటర్స్ డేటా తెప్పించి చూస్తామని చెప్పారు. బీహార్లో లాగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్.. ఆంధ్రప్రదేశ్‌లో చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఒప్పుకుంది. ఈవీఎంలపై టెక్నికల్ డౌట్స్ ఉన్నాయని ఆధారాలతో అడిగాం. హిందూపూర్‌లో పోలింగ్ బూతుల వివరాలతో సహా కేంద్ర ఎన్నికల సంఘానికి వివరించాం. క్షుణ్ణంగా పరిశీలిస్తామని చెప్పారు. ఓడిపోయామని ఈవీఎంలపై నేపం చూపెట్టట్లేదు. ప్రాక్టికల్‌గా మా వద్ద ఉన్న ఆధారాలను కేంద్ర ఎన్నికల సంఘం ముందు పెట్టాం. వైసీపీకి పార్లమెంట్లో 472 ఓట్లు వస్తే.. అసెంబ్లీలో ఒక ఓటు మాత్రమే వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్లో ఒక ఓటు వస్తే.. అసెంబ్లీకి 464 ఓట్లు వచ్చాయి. టీడీపీకి పార్లమెంట్లో 8 ఓట్లు వస్తే.. అసెంబ్లీకి 95 ఓట్లు వచ్చాయి. ఏపీలో కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసు. పార్లమెంటుకు అసెంబ్లీకి ఓటింగ్ ప్యాట్రన్లో చాలా వ్యత్యాసం వచ్చింది. ప్రపంచంలో ఉన్న అభివృద్ధి దేశాల్లో యూస్, జర్మనీ, యూరప్ లాంటి దేశాల్లో బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు జరుగుతున్నాయి . భారతదేశంలో కూడా పునరాలోచించాలని వైవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు.

# ఉగ్రవాదులు అల్ ఉమ్మా సభ్యులు

### పేలుళ్ల కుట్రలకు ఉపయోగించే ఇఐడి స్వాధీనం
### ఉగ్రవాదులకు సహకరించిన వారిపై ఆరా
### కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడి

రాయచోటి,జులై 3(సాక్ష్యం): అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్రవాదుల స్థావరాల ఏర్పాటుపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితులిద్దరూ 'అల్ ఉమ్మా' ఉగ్రవాదులని తెలిపారు. దేశంలోని మూడు ప్రధాన నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని తమిళనాడు ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు.

ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు. ఈ కేసుకు సంబంధించిన పలు వివరాలను పోలీసు అధికారులతో కలిసి డీఐజీ వెల్లడించారు. 'రాయచోటిలో నిందితులకు సహకరిస్తున్న వారిపై విచారణ చేస్తున్నాం.

దాదాపు 50 ఐఈడీలు తయారు చేసే సామగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఐసిస్, అల్ ఉమ్మా ఒకే రకమైన భావజాలం కలిగి ఉంటాయి. 'అల్ ఉమ్మా' దక్షిణ భారత్‌లో అతిపెద్ద ఉగ్రవాద సంస్థ. తమిళనాడు పోలీసుల వివరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నాం. రాయచోటిలో నియామకాలు, శిక్షణ ఇచ్చినట్లు విచారణలో నిర్ధరణ కాలేదు. పేలుడు సామగ్రి ఎలా వచ్చిందనేదానిపై విచారణ చేపడుతున్నాం. ఈ కేసుపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. 20 ఏళ్లయినా చట్టం నుంచి తప్పించుకోరనడానికి ఇది నిదర్శనం. పేలుడు పదార్థాల గురించి ఉగ్రవాదుల కుటుంబసభ్యులకు తెలుసా? లేదా? అనేది అనుమానాస్పదంగా ఉంది. వారికి తెలిసే



చేశారా? లేదా? అనేది విచారణలో తెలుతుంది. ఉగ్రవాదులు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్. రాయచోటిలో స్థిరపడిన తర్వాత 2013లో బెంగళూరులోని మల్లేశ్వరంలో జరిగిన పేలుళ్లలో వీరి ప్రమేయం ఉంది' అని డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలతో పాటు ఫ్యూయల్ ఆయిల్ కలిపిన అమ్మోనియం నైట్రేట్, గన్ పౌడర్‌లు.. దేశంలోని మూడు ప్రధాన నగరాలు, రైల్వే నెట్‌వర్క్‌ల మ్యాప్‌లు దొరికాయని వివరించారు. ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన స్థానిక పోలీసులు.. నిందితుల కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేశారు. అబూబకర్ సిద్ధిఖీ భార్య షేక్ సైరాభాను, మహ్మద్ అలీ భార్య షేక్ షమీమ్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వారిని కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

## ఉగ్రవాదుల నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ

- స్థానికంగా దొరికే వస్తువులతో బాంబుల తయారీ
- పట్టుకున్న బాంబులు నిర్వీర్యం చేసిన పోలీసులు

అన్నమయ్య,జులై 3(సాక్ష్యం): రాయచోటిలో అరెస్టయిన ఇద్దరు ఉగ్రవాదుల నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ జరుపుతున్నామని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. గురువారం రాయచోటిలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. అబూబకర్ సిద్దిక్ అలియాస్ సిద్దిక్ ఐదేళ్ల క్రితం రాయచోటిలోనే వివాహం చేసుకున్నాడని తెలిపారు. ఇక మరో ఉగ్రవాది మన్సూర్ 10 ఏళ్ల కిందట ఈ ప్రాంతంలోనే వివాహం చేసుకున్నాడని వివరించారు. అయితే వీరిద్దరి భార్యలను అనుమానాస్పద రీతిలో అరెస్టు చేశామని తెలిపారు. అదీకాక.. ఈ ఇద్దరు ఉగ్రవాదులు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ అని చెప్పారు. ఆ క్రమంలోనే వీరి నివాసాల్లో మందు గుండు సామగ్రి దొరికిందన్నారు. స్థానికంగా దొరికే వస్తువులతోనే వీరు బాంబులు తయారు చేస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. వీరు రాయచోటిలో స్థిరపడిన అనంతరం 2013లో కర్ణాటకలోని మల్లేశ్వరంలో బాంబు పేలుళ్ల ఘటనలో ఈ ఉగ్రవాదుల హస్తం ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా.. ఈ ఉగ్రవాదుల వద్ద దేశంలోని మూడు ప్రధాన నగరాలకు చెందిన మ్యాప్ ఉందని చెప్పారు. ఇక రైల్వే నెట్ వర్క్ సైతం ఈ ఉగ్రవాదుల వద్ద లభ్యమైందన్నారు. దక్షిణ భారతదేశంలో ఆలూమా అనే ఉగ్రవాద సంస్థలో వీరిద్దరు కీలక వ్యక్తులుగా ఉన్నారన్నారు. వీరిద్దరిపై లోతుగా విచారణ జరుపుతామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. ఇదిలావుంటే రాయచోటిలో ఉగ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను పోలీసులు నిర్వీర్యం చేశారు. 30 ఏళ్లుగా పట్టణంలో స్థావరాలు ఏర్పాటు చేసుకున్న ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని ఐబీ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారి వద్ద స్వాధీనం చేసుకున్న సూట్ కేసు బాంబులు, బకెట్ బాంబులను రాయచోటి డీఎస్పీ కార్యాలయం పక్కన ఆక్టోపస్ పోలీసులు నిర్వీర్యం చేశారు.

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

### అండగా ఉంటామని హామీ

అమరావతి,జూలై3(సాక్ష్యం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ కలిశారు. గురువారం తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లిన వంశీ.. కష్ట కాలంలో తనకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ



ఆరోగ్య స్థితి గురించి వైఎస్ జగన్ ఆరా తీశారు. ఎప్పుడూ అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. వల్లభనేని వంశీ వెంట ఆయన సతీమణి పంకజశ్రీ కూడా ఉన్నారు. వల్లభనేని వంశీపై మొత్తం 11 కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో వంశీని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. కోర్టు రిమాండ్ విధించడంతో.. విజయవాడ సబ్ జైలులో 137 రోజులుగా రిమాండ్ ఖాదీగా ఉన్నారు. జైల్లో ఉన్న సమయంలోనే వంశీ అనారోగ్యం బారిన పడ్డారు. అన్ని కేసుల్లోనూ కోర్టులో ఊరట దక్కడంతో.. 137 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చారు. బుధవారం ఉదయం విజయవాడ జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు రాగానే వంశీని చూసి ఆయన సతీమణి పంకజశ్రీ ఎమోషనల్ అయ్యారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

### త్వరలో కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నాం
### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి

నెల్లూరు,జులై 3(సాక్ష్యం):: రాజకీయాలు, కులమతాలకి అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వంలో



సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నెల్లూరు జిల్లాలోని చేజర్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. సూపర్ 6 హామీలను వరుసగా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఎన్టీఆర్ పెన్షన్లు, దీపం పథకం, తల్లికివందనం అమలు చేశామని వెల్లడించారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నామని ప్రకటించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే ఆడబిడ్డ నిధి అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. ఏపీలో త్వరలో 80వేల కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రకటించారు. చేజర్లలో రూ. 1.20కోట్లతో గ్రామ కొలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం సంగం బ్యారేజీ పనులని కట్ అండ్ పేస్ట్ లా చేశారని విమర్శించారు. ఇప్పుడు రూ.73 కోట్లతో సంగం బ్యారేజిపై రోడ్ నిర్మాణం చేపట్టి ముంబై హైవేకి కనెక్ట్ చేయబోతున్నామని తెలిపారు. చేజర్లలో రూ. 2కోట్లతో చెన్నకేశవ స్వామి ఆలయం పున:నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే

**– కోదాడ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు రెవ వి యేసయ్య**



**కోదాడ జులై 3 (సాక్ష్యం)** స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ కోదాడ నియోజకవర్గ ప్రెసిడెంట్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్ యేసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ క్రైస్తవ సువార్త నిమిత్తం యేసు ప్రభువు శిష్యులలో ఒకడైన తోమా మన దక్షిణ భారతదేశానికి క్రీస్తుశకం 52వ సంవత్సరంలో విచ్చేసి కేరళ తమిళనాడు ఇతర రాష్ట్రాల్లో అనేకమంది సత్య సువార్తను బోధించి రోగులను బాగు చేసి దేశమంతా సువార్తను ప్రకటించాడు. మొదటి శతబ్దం 72లో హత సాక్షి అయిన ఇండియన్ క్రిస్టియన్ డే గా జరుపుకుంటున్నారు. యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, అసోసియేషన్ కోఆర్డినేటర్ రెవ సుందర్ రావు, కోదాడ నియోజకవర్గ సెక్రెటరీ రెవ. రాజేష్, కోదాడ పట్టణ ప్రెసిడెంట్ రేవ ప్రభుదాస్, అనంతగిరి మండల ప్రెసిడెంట్ రేవ. డానియల్, అసోసియేషన్ మెంబర్స్ రేవ. సామ్యేల్, రేవ నెహెమ్యా, యువరాజ్, బాబు మోజస్ ఇస్మాయిల్, కిరణ్, సరిత, పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి



**కోదాడ జులై 3 (సాక్ష్యం)** ఇంజనీరింగ్ డిగ్రీ, పీజీ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించి ఆర్డిఓకు వినతి పత్రం అందించడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సినటువంటి 7200 కోట్ల రూపాయలను విడుదల చేయకుండా అందాల పోటీలకు 200 కోట్లు ఖర్చు పెట్టడానికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయని వారు ప్రశ్నించారు. కామల్ల ఉదయ్, పులి రాఖి, జిల్లా నాయకులు డి వేణు, పిడిఎస్యు డివిజన్ నాయకులు గుండు ఉమేష్, బి యశ్వంత్, నూనె కళ్యాణ్, రాము, విద్యార్థినీ విద్యార్థులు రమ్య, శైలజ, స్పందన, సులోచన, సాహితీ, శ్రీదేవి పాల్గొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు మహిళా ప్రిన్సిపాల్ ను నియమించాలి

**– ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ డిమాండ్**



**మిర్యాలగూడ డివిజన్ జూలై 03 (సాక్ష్యం న్యూస్)** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డి ఏ ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లో మహిళ ప్రిన్సిపాల్ ని ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థినిలు ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు కావున మహిళా ప్రిన్సిపాల్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుందన్నారు. గర్ల్స్ ఆశ్రమ పాఠశాలకు మహిళా ఉపాధ్యాయుల నియమించడమే ఉత్తమమన్నారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో ఉన్న గుట్టను తొలగించాలని పేర్కొన్నారు గుట్టను తొలగించడం వల్ల విద్యార్థినులకు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ ఏర్పాటు అయితది అన్నారు తద్వారా విద్యార్థులు శారీరక దృఢత్వాన్ని పొందగలుగుతారన్నారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షుడు అనిల్ నాయకులు అఖిల్ బన్నీ మణి తరుణ్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### చౌటుప్పల్ నూతన మున్సిపల్
# కమిషనర్‌కు సీపీఐ నాయకులు ఘన సన్మానం



**చౌటుప్పల్ జులై 03 (సాక్ష్యం)** చౌటుప్పల్ నూతన మున్సిపల్ కమిషనర్‌గా నియమితులైన గుత్తా వెంకటరామిరెడ్డి ని గురువారం సిపిఐ నాయకులు మున్సిపల్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పలు సమస్యల్ని కమిషనర్ దృష్టికి తీసుకెల్లగా, కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, ఉడుత రామలింగం, %ూాెకీ% జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నరసింహ, బద్దుల సుధాకర్, బోయ మంకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి బంద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ సెర్చ్

**– డీసీపీ అక్షాన్ష్ యాదవ్**







**చౌటుప్పల్ జులై 03 (సాక్ష్యం)** శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ అక్షాన్ష్ యాదవ్ అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు భువనగిరి జిల్లా డిసిపి అక్షాన్ష్ యాదవ్ సమక్షంలో చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో పోలీసులు గురువారం కాటన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 61 ద్విచక్ర వాహనాలు,1 కారు,1 ట్రాక్టర్ తో పాటు 19 బిర్ బాటిల్లు,79 మద్యం కోటార్ బాటిల్లు పట్టుబడినట్లు తెలిపారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఎప్పటికప్పుడు పలు గ్రామాల్లో కాటన్ సెర్చ్ నిర్వహిస్తామని, యువకులు సమాజం పట్ల బాధ్యతతో వహించాలని, గంజాయి అమ్మే వారిపై సేవించే వారిపై ఉక్కు పాదం మోపుతున్నామని...గంజాయి అమ్మే వారి సమాచారం తెలిపితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పలు కేసులలో రౌడీ షిట్ ఉన్న పాత నేరస్థులను విచారించి సమాజం లో బాధ్యత గా మెజులుకోవాలని సూచించారు ..ఈ కార్యక్రమంలో డిసిపితో పాటు అడిషనల్ డిసిపి, లక్ష్మి నారాయణ ఏసిపి పటోళ్ళ మధుసూదన్ రెడ్డి ,నలుగురు సిఐలు, మన్మధ కుమార్,రూరల్ సిఐ రాములు,రామన్నపేట వెంకటేశ్వర్లు పదిమంది ఎస్ఐలు, 80 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

---

**విద్యార్థి, టీచర్ల మధ్య సంబంధం విశిష్టమైనది**

ఎంఎస్ విద్యా సంస్థల సీఈఓ సేకు శ్రీనివాసరావు



**కోదాడ జులై 3 (సాక్ష్యం)** మాస్టారుబి విద్యార్థి: మాస్టార్ని, విద్యార్థి అడిగాడు. సర్, మీరు నేర్పించిన విద్యతో మేము చాలా ఎత్తుకి ఎదిగినప్పుడు మీకు గిల్టీ ఫీలింగ్ రాదా అని.ఎందుకు అని ఆయన అడిగితే “మీరు” చేరలేని స్థాయికి మేము చేరుకున్నాం,కానీ మీరు మాత్రం ఇలాగే ఉండిపోతున్నారు కదా “అని”. దానికి మాస్టారు తనదైన శైలిలో కొంత విడమరిచి చెప్పాల్సి వచ్చింది. ఓ యాభై అంతస్తులున్న బిల్డింగ్ ఎవరు కడతారు.యాభై అడుగుల మనిషి కాదు కదా.ఆరు అడుగుల లోపే ఉన్న మనిషి కడతాడు. అంటే ఎంత ఎత్తున బిల్డింగ్ కట్టడానికి ,అంత ఎత్తున్న మనిషి కావాలి అంటే ఎలా?.ఎందరికో నీడనిచ్చే చెట్టు తనకు నీడ లేదే అని ఆలోచిస్తే ఈ సృష్టిలో ప్రకృతికి అర్థమే లేదు. తను నీడ గురించి ఆలోచించకుండా ఉంటేనే నలుగురికి నీడనివ్వగలదు.మాస్టారు కూడా అంతే. తన నీడలో ఎందరు ఎదిగినా ,అది తన ఎదుగుదలగా గుర్తించి, ఒదిగి ఉన్నప్పుడే ఆనందంగా ఉంటాడు. అది నేను ఆస్వాదించాను. విద్యార్థుల ఉన్నతే మాస్టార్లకు అమితమైన ఆనందం. మీ సేకు శ్రీనివాసరావు, సీ ఈ వో యం యస్ వి

---

## వ్యభిచార గృహంపై రూరల్ పోలీసులు దాడి

– ఆరుగురు మహిళలు ఇద్దరు విటులు నాలుగు సెల్ఫోన్ స్వాధీనం



**మిర్యాలగూడ డివిజన్ జూలై 03 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులోని ఆర్టీవో ఆఫీస్ ఎదురుగా ఇల్లు గల సక్కుబాయి అనే మహిళ ఇంటిలో ఇద్దరు యజమానులు వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం పై వెళ్లి తనిఖీ నిర్వహించగా ఇద్దరు విటులు మరియు ఆరు మంది మహిళ బాధితులను పట్టుబడి చేసి వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లను మరియు వెయ్యి రూపాయల నగదును స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసినట్టు మిర్యాలగూడ రూరల్ పోలీసు వారు తెలిపారు.

---

**ఖేడ్ మైనారిటీ గురుకుల**

**బాలుర పాఠశాల విద్యార్థుల ప్రభంజనం**




**నారాయణఖేడ్ జులై 03( సాక్ష్యం న్యూస్ )** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులు 2025 సం”రం జనవరి లో నిర్వహించిన ఆర్ట్ లోయర్ గ్రేడ్ టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు. అందులో ఆసిప్, అనస్, సమీర్, విగ్నేశ్, నంద కిశోర్, చరణ్ వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు, ఆర్ట్ ఉపాధ్యాయులు పి.రమేష్ పాఠశాల సిబ్బంది అభినందించారు.

---

# జీపీఎస్ పాఠశాలలను సందర్శించిన డీటీడీవో సౌజన్య





**నర్సంపేట (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలంలోని పలు గిరిజన గ్రామాలలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలను వరంగల్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సౌజన్య సందర్శించారు. ఈసందర్భంగా సౌజన్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా విద్యార్థులు శుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హజరయ్యేలా విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని సూచించారు. ఖానాపురం మండలంలోని గొల్లగూడెంతండా, కోమటిపల్లితండా, వజీనపల్లి, నర్సంపేట శివారు వడ్డెరకాలనీలో జీపీఎస్ పాఠశాలలను సందర్శించి పలు సూచనలు చేశారు. గొల్లగూడెం తండాలో లబ్ధిదారుడు నిర్మిస్తున్న ఇందిరమ్మఇంటిని పరిశీలించారు. కోమటిపల్లితండాలో విద్యార్థులతో పాటు మధ్యాహ్నభోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిడీఓ ఎస్ ఆర్ పి తెజావత్ గంగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## గురుకుల పాఠశాలలకు రూ. 170 కోట్ల రూపాయలు
### కేటాయించినందుకు రేవంత్ రెడ్డి ఫోటోకు జేపీసీల ఆధ్వర్యంలో పాలిభిషేకం



**సికింద్రాబాద్,సాక్ష్యం, జూలై 3..** బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల విద్యాలయాలకు రూ. 170 కోట్ల నిధులు విడుదల చేయడం అభినంద నియమానీ జేఏసీ సంస్థల సలహాదారులు నల్లా రాధాకృష్ణ కొనియాడారు. గురువారం సాయంత్రం 5 గంటలకు నాచారం లోని అను ఫర్నిచర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభి శేఖం చేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ కన్వీనర్ కనుకుంట్ల విజయ్ కుమార్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్ల రాధాకృష్ణ హాజరై మాట్లాడుతూ రోజు రోజుకు గురుకులాలకు ఆదరణ పెరుగుతున్నందున విద్యార్థిలకు మరిన్ని గురుకులాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇ కార్యక్రమానికి హాజరైన వారిలో.. మామిడాల రాజిరెడ్డి, రామ్ కోటేశ్వరరావు, ప్రేమకుమర్, గౌరీ, నందిని రెడ్డి,నీల వతి, మహేష్ యాదవ్, సిద్దిక్ సోనూ, గడ్డం శ్రీను, గద్ద యుగేందర్, రాజు బాబు, కనకమేడల రాంబాబు, అలగరీ రాజు, కరాటే శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

### జులై 4 ఎల్బీ స్టేడియంలో స్టేడియంలో ఏఐసీసీ
## అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సభను దిగ్విజయం చేద్దాం..



**నారాయణఖేడ్ జులై 03( సాక్ష్యం న్యూస్ )** జూలై 4 మధ్యాహ్నం 3 గంటలకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి నేతలతో హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు గ్రామస్థాయి అధ్యక్షులతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు మహిళా కాంగ్రెస్ నాయకులకు బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ, నాయకులకు, మహిళా కాంగ్రెస్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు యన్ ఎస్ యు ఐ నాయకులు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు కావున నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి..

## జాతీయ ఆహార భద్రత పథకంలో కందుల మినీ కిట్స్ పంపిణీ

**– వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్**



**సాక్ష్యం న్యూస్ జులై 03 దంతాలపల్లి ప్రతినిధి** స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత పథకం లో భాగంగా కందుల మినీ కిడ్స్ పంపిణీ కార్యక్రమము చేశారు. కార్యక్రమములో బాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుగులోత్ భట్టు నాయక్, పిఏసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్ ల చేతుల మీదుగా కందుల మినికిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దంతాలపల్లి మండల వ్యవసాయ అధికారి,వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు జిల్లా నాయకులు రాంరెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఆవుల సురేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్,కసిరెడ్డి నవీన్ రెడ్డి,కడుదుల మధుకర్ రెడ్డి,వెంకటేశ్వర్లు,మహేందర్ రెడ్డి,బుచ్చయ్య వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు
## రాంచందర్ రావును కలిసిన నాచారం బిజెపి శ్రేణులు



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 3...** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గా నియమించబడిన ఎన్. రాంచందర్ రావును నాచారం డివిజన్ కు చెందిన పలువురు బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు వై. సత్యనారాయణ, బేక్కరి రవీందర్ రెడ్డి, రాగిరి మోహన్ రెడ్డి, కె.రవీందర్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షుడు ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు నవీన్,అభిషేక్ గౌడ్, దయ గౌడ్, రవికాంత్, ప్రతాప్ రెడ్డి, సాయి గౌడ్, వెంకట్ నాయక్, నవీన్, బాలు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సూచన





**ఇందల్వాయి మండల సాక్ష్యం జూలై 3...**ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల 16 ఆరోగ్య ఉప కేంద్రాల యొక్క ఆశా కార్యకర్తల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి వైద్యాధికారిని డాక్టర్ క్రిస్టినా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని ప్రతి ఆశా కార్యకర్త ప్రతిరోజు ఇంటింటికి తిరిగి ఫివేర్ సర్వే చేయాలని, స్టాప్ డయరియా కార్యక్రమం నిర్వహించాలని, నీటి నిల్వలు లేకుండా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కచ్చితంగా పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలా సంఖ్య పెంచాలని బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు తాగించాలని ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లికి వారి కుటుంబ సభ్యులకు తెలియజేయాలని ముర్రుపాల వలన వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని బిడ్డకు కనీసం రెండు సంవత్సరముల వరకు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. తల్లి బిడ్డకు పాలిచ్చినప్పుడు చేతులు శుభ్రపరుచుకోవాలి. బిడ్డ మలమూత్ర విసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రపరుచుకోవాలి. తల్లిపాలు శ్రేష్టమైనవి ఖర్చులేనివి వేడి చేయాలని ఆలోచన అవసరం లేదు కాబట్టి తప్పక బిడ్డకు తరచుగా తల్లిపాలు త్రాగించాలి. బిడ్డ పుట్టిన వెంటనే జీరో డోస్ పోలియో, బీసీజీ,హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేయించాలి. ప్రతి అంగన్వాడి కేంద్రంలో స్కూళ్లలో హాస్టల్లో ఓఆర్ఎస్, జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి నెలలో రెండుసార్లు ప్రతి ప్రభుత్వ పాఠశాలను అంగన్వాడి కేంద్రాన్ని రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ దేవపాలా, ఎమ్.ఎల్.ఎచ్.పి. లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం



**నిజామాబాదు సాక్ష్యం జూలై 3...**నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 2వ తేదీ నిర్వహించినటువంటి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో భాగంగా గెలుపొందిన అథ్లెట్స్ కు నేడు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నాగారంలోని రాజారామ్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది అని ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి వై ఎస్ ఓ పవన్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ డివైఎస్ఓ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమం ఆటలకు అమ్మ వంటి అథ్లెటిక్స్ కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గెలుపొందిన పాఠశాలకు ఛాంపియన్షిప్ ట్రోఫీలను అందజేశారు. బాలుల విభాగంలో మొదటి ఓవరాల్ ఛాంపియన్షిప్ మహాత్మ జ్యోతిబాపూలే మోర్తాడ్ జట్టు కైవసం చేసుకోగా, రెండో ఛాంపియన్షిప్ క్షత్రియ పాఠశాల పెర్కిట్ అందుకుంది, మూడవ ఛాంపియన్షిప్ సిద్ధార్థ పాఠశాల నందిపేట్ సాధించింది . అదేవిధంగా బాలికల విభాగంలో మొదటి ఛాంపియన్షి కేజీబీవీ సిరికొండ సాధించగా, రెండవ ఛాంపియన్షిప్ విజయ హై స్కూల్ నిజామాబాద్ అందుకుంది, మూడవ చాంపియన్షిప్ విద్యా హై స్కూల్ డిచ్పల్లి కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ట్రస్మా చీఫ్ అడ్వైజర్ మామిడాల మోహన్, టీచర్స్ యూనియన్ బీసీ నాయకులు మురలీకృష్ణ, అసోసియేషన్ సభ్యులు మధు , వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## షిఫ్టింగ్ పర్మిషన్ లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి: పిడిఎస్‌యు - టిఎస్‌పి డిమాండ్



**బీర్కూర్ బాన్సువాడ సాక్ష్యం జూలై 3...** ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు(ఎస్) తెలంగాణ స్టూడెంట్ పరిషత్ (టి ఎస్ పి) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బీర్కూర్ మండల విద్యాధికారి వెంకన్న కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు (ఎస్) జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్, టి ఎస్ పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ స్థానిక బీర్కూర్ మండల కేంద్రంలో గల ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయన్నారు, విద్యా సంస్థలు ఇష్ట రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి మరి విద్యాసంస్థలను కొనసాగిస్తున్నారు. వారి పాఠశాలలను ఉన్న చోటునుండి మరొక చోటుకి మార్చుకుంటూన్నారు. ప్రభుత్వ%శీ% ఒక్క చోటున పర్మిషన్ ఇస్తే, వారు మరొకచోటుకు మార్చుకుంటున్నారన్నారు. పర్మిషన్ ఒక్కదగ్గర విద్యార్థుల అడ్మిషన్స్ ఒక్కదగ్గర వ్యక్తిగతంగానే ఎక్కడ పడితే అక్కడికి మార్చి మార్చి విద్యాసంస్థలను కొనసాగిస్తున్నారు.. మరొక విద్యాసంస్థ అయితే పూర్తిగా రేకుల షెడ్డులో కొనసాగుతుంది అది కూడా ఇప్పుడు శిథిలావస్థకు గురైంది. 400 మంది విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందో తెలియని పరిస్థితి లో ఉందన్నారు. అంతే కాకుండా ఈ విద్యాసంస్థలకి విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలం లేదు, కనీస అవసరాలు తీర్చుకునేందుకు మరుగుదొడ్లు లేవు, తాగడానికి మినరల్ వాటర్ సదుపాయం లేదు, ఫైర్ సెప్టి అసలే లేదు. ఈ వర్షాకాలం లో అయితే ఆ స్కూల్స్ లో విద్యార్థులు అడుగేసిన అడుగు తీసిన మొత్తం బురదమాయమై ఉంటాయి. చాలా రకాల ఇబ్బందులు ఈ విద్య సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఎదుర్కుంటూ, విద్యను కొనసాగిస్తున్నారు. ప్రయివేట్ యాజమాన్యాలు ఈ విద్యాసంస్థల్లో వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ,అనర్హత కలిగిన టీచర్లతో విద్య బోధన కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తూన్నారు.కావున ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న ఈ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా %వీజూ% కు విజ్ఞప్తి చేశామన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున్న ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా నిర్వహించిన ప్రపంచ మెకానిక్ డే



**కామారెడ్డి టౌన్ సాక్ష్యం జూలై 3...**కామారెడ్డి టూ విలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెకానిక్స్ అందరు పాల్గొని మెకానిక్ జెండా ఆవిష్కరణ మరియు కేకు కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నాము ఇట్టి సందర్భంగా అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మెకానిక్స్ లా ఐక్యత కోసం పాటుపడతనని అందరిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు అలాగే పట్టణ కార్యదర్శి రాజు మాట్లాడుతూ మెకానిక్స్ అంటే ప్రాణం లేని మోటర్ సైకిల్స్ ని ప్రాణం పోసే డాక్టర్ మేము అని అన్నారు ఇట్టి సందర్భంగా మెకానిక్స్ అందరు జై మెకానిక్ మెకానిక్స్ ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారుఇట్టి కార్యక్రమంలో శ్యామ్ రావు మాచారెడ్డి శ్రీనివాస్,ధనరాజ్, విష్ణు, విజయ్,సంజీవ్,నిజామాబాద్ రాజన్న, రాజేష్, విజయ్,డిచిపల్లి శ్రీనివాస్, ఇందల్వాయి మనోజ్ ఇంకా జిల్లాలోని పలువురు మెకానిక్స్ పాల్గొన్నారు

### మెదక్ గ్రామీణ అధ్యక్షులు
## సమ్మేళనం విజయవంతం చేయాలి

జులై 4న హైదరాబాదులో
నిర్వహిస్తున్న కాంగ్రెస్ గ్రామీణ అభివృద్ధి సమ్మేళనం



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 3 జులై** బహిరంగ సభ విజయవంతం చేయాలి మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పడిగే స్వరూప పిలుపునిచ్చారు జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరు బహిరంగ సభకు మండాలు గ్రామాలు పట్టణాలు అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ భాగాల అధ్యక్షులు మహిళా సంఘాలు ఎస్ ఎ సూఐ నాయకులు పెద్ద ఎత్తున తలరి రావాలని మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ పిలుపును ఇచ్చారు

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- కల్వకుర్తి మున్సిపాలిటీ మండలం పరిసరాల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- తెలంగాణ టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి, సాక్ష్యం జూలై 3...**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఐక్యత ఫౌండేషన్ శంకర నేత్రాలయ చెన్నై వారు కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ నిర్వహించడం జరుగుతుందని జులై 05వ తేదీ శనివారం నుండి 13వ తేదీ ఆదివారం వరకు.ప్రతి రోజు ఉదయం 09:00 గం.ల నుండి మధ్యాహ్నం 01:00 గం.ల కంటి పరీక్షలు చేయించుకోవాలని,ఉచిత కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు.

# విద్యార్థుల నమోదు శాతం పెరగాలి

- గణిత టీచర్‌గా మారిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం
- తరగతి గదిలలో విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాల పరిశీలన
- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్









**పెద్ద శంకరంపేట్ సాక్ష్యం జూలై 3...**పెద్ద శంకరం పేట మండల కేంద్రంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్విద్యార్థులను నమోదు శాతం పెంచాలని విద్యార్థుల భవిష్యత్ ప్రగతికి మార్గదర్శనం చేయడం వంటి పనులు ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన బాధ్యతలలో భాగమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి వసతులు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. 9వ తరగతి విద్యార్థులతో గణిత టీచర్ గా మారి గణిత పాఠాలు బోధించారు. దాదాపు 30 నిమిషాల పాటు గణితం ను ఎలా నేర్చుకోవాలి ఎలా ఒడిసి పట్టాలి అని మెలకువలు నేర్పిస్తూ గణితం లో ఉన్న సిద్ధాంతాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధిస్తూనే సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను చెప్పలేని సమాధానాలను స్వయంగా విద్యార్థులకు బోధించారు.విద్యార్థులలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంక్షేమ కోసం అన్ని రకాల మౌలిక వసతులు సదుపాయాలు కల్పిస్తూ యూనిఫామ్, టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ అందిస్తున్నామన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని విద్యార్థులు సంతృప్తితో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.కలెక్టర్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు... ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకిర్ అలీ వివిధ శాఖల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కనీసం దయ చూపలేదు

- చికిత్స కేంద్రంపై కూలిన వృక్షం తప్పిన ప్రాణాపాయం - అధికారులు స్పందించాలని కోరుతున్న రైతులు







**రామయంపేట్ సాక్ష్యం జూలై 3...** రామాయంపేట రాజకీయ పట్టణమే కానీ అభివృద్ధికి ఆమడ దూరంలో కొనసాగుతున్నది 50 సంవత్సరాలు గా నిర్మించిన మండల ప్రజా పరిషత్ పురాతన బ్లాక్ ఆఫీస్ భవనాలను తొలగించి నూతనంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం నిర్మించిన నాయకులు పై అధికారులు శిథిలవస్తులో ఉన్న మూగజీవాల చికిత్స కేంద్రాన్ని ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమని ప్రజలు అంటున్నారు నల్ల పోచమ్మ గుడి వెనుకకు ఆనుకొని ఉన్న రామాయంపేట పశువుల ఆసుపత్రి ఇప్పటివరకు కూడా ఎటువంటి మరమ్మత్తులకు కనీస అవసరాలకు నోచుకోకపోవడం విచారకరం ముందు భాగంలో శిథిలమైపోతున్న రెండు గదులు దానికి ఉన్న మెయిన్ గేటు అలాగే వదిలేసి వెనుక వైపు నుంచి చికిత్స కార్యక్రమాలు చేపడుతుండడంతో ఈ రెండు గదుల్లో అసాంఘిక కార్యకలాపాలు తాగుబోతులకు ఆలవాలంగా మారిందని స్థానికులు అంటున్నారు పశువులు మధ్యలో తగ్గిపోయిన చాలామంది రైతులు పాడి రైతులు గేదెలను ఆవులను పెంచుకుంటున్నారు అలాగే ఇంటిలో పెంచుకునే కుక్కలు చికిత్స కొరకు పశ్వాసుపత్రి ఎంతైనా అవసరం ఉంది విలువైన మందులు ఇంజక్షన్లు నిల్వ చేసుకోవడానికి ఉన్న ప్రధాన గది నాచు గోడల పగుళ్లు వర్షం పడితే రక్షణ లేదని వైద్యాధి కారులు వాపోతున్నారు ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్టు మంగళవారం రోజు రాత్రి ఆసుపత్రి ఆవరణలో ఉన్న పెద్ద చెట్టు వానకు విరుచుకు పడడంతో పశువులకు చికిత్స చేసే షెడ్డు పూర్తిగా కూలిపోవడం జరిగింది ఒకవేళ అది చికిత్స సమయంలో పడి ఉంటే డాక్టర్ తో పాటు రైతులు గేదలు కూడా మరణించేవని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు ఆరోగ్యకరమైన ఆసుపత్రిని అనారోగ్యకరంగా మార్ ఉన్న పరిస్థితులను గుర్తించి దానికి మరమ్మత్తులు కొత్త చెట్టు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు

## ఈనెల 15న తూర్పుగౌని ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో ఉత్సవాలు

- బోనాల ఉత్సవాలకు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు రూ.లక్ష విరాళం



**అందోలు, సాక్ష్యం జూలై 3...** జోగిపేట తూర్పు గౌని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదిన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్ణయించారు. గురువారం సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మాణించారు. ఈ ఉత్సవాల నిర్వాహణకు పట్టణ 17వ వార్డు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. నిర్వాహణ బాధ్యతలను రిటైర్డ్ ఉద్యోగి సంఘ నాయకులు తిమ్మిగారి పాండుకు అప్పగించారు. లక్ష రూపాయల విరాళాన్ని అందజేసిన చిట్టిబాబుకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ కుల బంధువులు ఇంటికి ఒక బోనం తీయాలని నిర్ణయించారు. మహంకాళి అమ్మవారి ఊరేగింపు తూర్పు గౌనీ ముదిరాజ్ సంఘం నుండి పోచమ్మ గుడి వరకు జరుపబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జుట్టు విఠల్, ముదిరాజ్ సంఘ నాయకులు కొత్త శ్రీను, కాళయ్య, నర్సింగ్ సాయిబాబా, జంగిలి వెంకటేశం, అంతం దానయ్య, అంతం శ్రీను, అరిగే వెంకటేశం, అరిగే శ్రీరాములు, దర్మేందర్, అయ్యప్ప సునీల్, గట్టుకింది ఆంజనేయులు పాల్గొన్నారు.

# శుభమన్ గిల్ డబుల్ సెంచరీ

**బద్దలైన అనేక రికార్డులు**

**311 బంతుల్లో ద్విశతకం పూర్తి**

**భారీ స్కోర్ దిశగా భారత్..**

**6 వికెట్ల నష్టానికి 515 పరుగులు**



ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టెస్టులో శుభమన్ గిల్ డబుల్ సెంచరీ చేశారు. ఎడ్జ్‌బాస్టన్‌లో తన మొదటి టెస్ట్ డబుల్ సెంచరీ సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను అనేక రికార్డులను నెలకొల్పాడు. శుభమన్ గిల్ 311 బంతుల్లో డబుల్ సెంచరీ పూర్తి చేశారు. 21 ఫోర్లు మరియు 2 సిక్సర్లతో ఈ స్కోరును సాధించాడు. సంయమనంతో కూడిన ఇన్నింగ్స్‌తో భారత స్కోరు పెంచుకుంటూ వెళ్లారు. గిల్ ఇంగ్లాండ్‌లో టెస్ట్ డబుల్ సెంచరీ సాధించిన మొదటి భారత కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు, ఇది ఒక అరుదైన రికార్డు. వరుసగా ఇంగ్లాండ్‌పై ధర్మశాల (2024), హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్ (2025)లో సెంచరీలు సాధించాడు. ఇది ఇంగ్లాండ్‌పై వరుసగా మూడు టెస్ట్‌లలో సెంచరీలు సాధించిన ఐదవ సందర్భంగా నమోదైంది. ఇంతకు ముందు మొహమ్మద్ అజహరుద్దీన్, దిలీప్ వెంగ్సర్కర్, రాహుల్ ద్రవిడ్ ఈ ఫీట్ సాధించారు. ఈ డబుల్ సెంచరీతో, గిల్ 25 ఏళ్లలోపు ఏడు టెస్ట్ సెంచరీలతో వీరేంద్ర సెహ్వాగ్ , రవి శాస్త్రీలతో పాటు రెండో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (19 సెంచరీలు) అగ్రస్థానంలో ఉన్నారు. గిల్ తన కెప్టెన్సీలో మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌లలో (హెడింగ్లీ ,ఎడ్జ్‌బాస్టన్) సెంచరీలు సాధించాడు, విజయ్ హజారే (1951%-%52) , మొహమ్మద్ అజహరుద్దీన్ (1990) తర్వాత ఇంగ్లాండ్‌పై వరుస టెస్ట్ సెంచరీలు సాధించిన మూడవ భారత కెప్టెన్‌గా నిలిచారు. గిల్ ఎడ్జ్‌బాస్టన్‌లో టెస్ట్ సెంచరీ (డబుల్ సెంచరీ) సాధించిన రెండవ భారత కెప్టెన్‌గా నమోదయ్యాడు, ఇంతకు ముందు విరాట్ కోహ్లీ 2018లో ఈ ఫీట్ సాధించాడు. శుభమన్ గిల్ ఇప్పటికే వన్డేల్లో డబుల్ సెంచరీ చేశారు. 2023లో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో న్యూజిలాండ్‌పై జరిగిన మొదటి %ాణ×% మ్యాచ్‌లో 208 పరుగులు (149 బంతులు, 19 ఫోర్లు, 9 సిక్సర్లు) చేశారు. పురుషుల %ాణ×% క్రికెట్‌లో డబుల్ సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా నిలిపింది. ఈ రికార్డు గతంలో ఇషాన్ కిషన్ (24 సంవత్సరాల 145 రోజులు, 2022లో బంగ్లాదేశ్‌పై 210) పేరిట ఉంది. పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. సెనా దేశాల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి ఆసియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. 2011లో లార్డ్స్ వేదికగా శ్రీలంక కెప్టెన్‌గా తిలకరత్న దిల్షాన్ 193 పరుగులు చేశాడు. ఇదే ఇప్పటి వరకు ఆసియా కెప్టెన్ అత్యధిక స్కోర్. ఇంగ్లండ్‌పై డబుల్ సెంచరీ సాధించిన తొలి భారత కెప్టెన్‌గానూ చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్ గడ్డపై డబుల్ సెంచరీ బాదిన తొలి పర్యాటక జట్టు కెప్టెన్‌గా కూడా నిలిచాడు. భారత కెప్టెన్‌గా డబుల్ సెంచరీ బాదిన రెండో పిన్నవయస్కుడిగా కూడా గిల్ నిలిచాడు. గిల్ కన్నా ముందు మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ(23 ఏళ్ల 39 రోజుల వయసులో) ఈ ఫీట్ సాధించాడు. పటౌడీ ఇంగ్లండ్‌తో ఢిల్లీ వేదికగా 1964లో జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించాడు. సచిన్ టెండూల్కర్(26 ఏళ్ల 189 రోజుల), విరాట్ కోహ్లీ(27 ఏళ్ల 260 రోజులు) గిల్ తర్వాతి స్థానాల్లో నిలిచారు.

మరివైపు 310/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. టీమిండియా పటిష్ఠ స్థితిలో నిలిచింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట లంచ్ అనంతర సెషన్ లో భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 515 పరుగులు చేసింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు బౌలింగ్ ఎంచుకోగా, భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ముందుండి జట్టును నడిపించాడు. ఓపికగా ఆడుతూ ఇంగ్లండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న గిల్, 340 బంతుల్లో 27 ఫోర్లు, 2 సిక్సర్లతో 234 పరుగులు చేసి అజేయంగా క్రీజులో ఉన్నాడు. అతనికి రవీంద్ర జడేజా (89), యశస్వి జైస్వాల్ (87) చక్కటి సహకారం అందించారు. వీరిద్దరూ కీలక అర్ధశతకాలతో జట్టు స్కోరును పెంచడంలో కీలక పాత్ర పోషించారు. ఆరంభంలో కేఎల్ రాహుల్ (2) వికెట్‌ను త్వరగానే కోల్పోయినా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు బాధ్యతాయుతంగా ఆడారు. జైస్వాల్, జడేజా ఔటైన తర్వాత, గిల్.. వాషింగ్టన్ సుందర్ (26లి)తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ రెండు వికెట్లు పడగొట్టగా, బెన్ స్టోక్స్, షోయబ్ బషీర్, జోష్ టంగ్, బ్రైడన్ కార్స్ తలో వికెట్ తీశారు. భారీ స్కోరు సాధించిన టీమిండియా ఈ మ్యాచ్‌పై పట్టు బిగించింది.



# చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా

రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) చరిత్రలో 100 వికెట్లతో పాటు 2000 పరుగులు చేసిన ఏకైక ఆటగాడిగా రవీంద్ర జడేజా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా జడేజా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో జడేజా తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు.137 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 89 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి 6వ వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. ఈ క్రమంలో డబ్ల్యూటీసీలో 2000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 2021లో డబ్ల్యూటీసీ ప్రారంభమవ్వగా..ఇప్పటి వరకు 41 మ్యాచ్‌లు ఆడిన జడేజా 25.92 సగటుతో 132 వికెట్లు తీయడంతో పాటు 2000 ప్లస్ రన్స్ చేశాడు. మరే ఆటగాడు కూడా ఈ ఫీట్ సాధించలేదు. డబ్ల్యూటీసీలో జడేజా ఇప్పటి వరకు మూడు సెంచరీలు చేశాడు. బౌలింగ్‌లో ఆరు సార్లు 5-వికెట్ల ఘనతను అందుకున్నాడు.ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో సెంచరీ దిశగా సాగిన జడేజాను జోష్ టంగ్ షార్ట్ పిచ్ డెలివరీతో కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. 310/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ లంచ్ బ్రేక్ సమయానికి 6 వికెట్లకు 419 పరుగులు చేసింది. క్రీజులో శుభ్‌మన్ గిల్(168 బ్యాటింగ్)తో పాటు వాషింగ్టన్ సుందర్(1 బ్యాటింగ్) ఉన్నారు. తొలి సెషన్‌లో భారత్ 25 ఓవర్లు ఆడి ఒకే ఒక్క వికెట్ కోల్పోయి 109 పరుగులు చేసింది.

# లైవ్ మ్యాచ్‌లో పాము ప్రవేశం

శ్రీలంక క్రికెట్ జట్టు బుధవారం జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టును 77 పరుగుల తేడాతో ఓడించింది. ఆర్ ప్రేమదాస స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో మైదానంలోకి సుమారు 6 అడుగుల పొడవున్న పాము దూసుకురావడంతో కలకలం రేగింది. ఈ సమయంలో ఆటగాళ్లు మైదానంలో ఆడుతున్నారు. ఈ క్రమంలో పామును చూసి అందరూ ఆగిపోయారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.శ్రీలంక జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. పేలవమైన ఆరంభం తర్వాత కుశాల్ మెండిస్ (45) మంచి ఇన్నింగ్స్ ఆడగా.. కెప్టెన్ చరిత్ అసలంక అద్భుతమైన సెంచరీ సాధించాడు. అసలంక 106 పరుగుల ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు, 6 ఫోర్లు కొట్టాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జట్టు 244 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ మూడో ఓవర్ సందర్భంగా ఈ పాము మైదానంలోకి ప్రవేశించింది. దీనిని కెమెరాలో బంధించారు. మైదానంలో పాకుతూ వస్తున్న ఈ పాము పిచ్ వైపు వేగంగా కదిలింది. దీంతో మ్యాచ్‌ను కొంతసేపు నిలిపివేయాల్సి వచ్చింది. ఇంతకు ముందు కూడా శ్రీలంకలో ఈ తరహా పాము మైదానంలోకి ప్రవేశించింది. కొన్ని రోజుల క్రితం ఒక మ్యాచ్ సందర్భంగా పామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ కూడా కెమెరాకు చిక్కాడు.245 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్ జట్టుకు మంచి ఆరంభం లభించింది. తంజీద్ హసన్(62), నజ్ముల్ హుస్సేన్ శాంటో(23) నిలకడైన ఇన్నింగ్స్‌తో బంగ్లాదేశ్ ఒక వికెట్ నష్టానికి 100 పరుగులు చేసింది. కానీ నజ్ముల్ రనౌట్ అయిన తర్వాత మొత్తం జట్టు కుప్పకూలింది. 100 పరుగులకు కేవలం ఒక వికెట్ కోల్పోగా.. అది 125/9గా మారింది. చివరికి అలీ కొంతసేపు పోరాడి అర్ధ సెంచరీ(51) సాధించినా అది సరిపోలేదు. శ్రీలంక క్రికెట్ జట్టు మొదటి వన్డేను 77 పరుగుల తేడాతో గెలుచుకుంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండో వన్డే శనివారం, జూలై 5న జరగనుంది. సిరీస్‌లో చివరి మ్యాచ్ జూలై 8న ఉంటుంది.





# జైస్వాల్ సెంచరీ మిస్..

**భారత ఓపెనర్ యశస్వి జైశ్వాల్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో మరోసారి అద్భుతంగా రాణించాడు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఇండియా తరపున జైస్వాల్ కేవలం 107 బంతుల్లో 13 ఫోర్లతో 87 పరుగులు చేసి అదరగొట్టాడు. అయితే, చిన్న తేడాతో తను ఓ పెద్ద రికార్డును మిస్ చేసుకున్నాడు. యశస్వి జైస్వాల్ 2000 టెస్ట్ పరుగుల మైలురాయిని చేరుకోవడానికి కేవలం 10 పరుగుల దూరంలో ఆగిపోయాడు. ఒకవేళ ఈ మ్యాచ్‌లో అతను ఆ మార్క్‌ను దాటి ఉంటే, అత్యంత వేగంగా 2000 టెస్ట్ పరుగులు పూర్తి చేసిన భారత ఆటగాడిగా హిస్టరీ క్రియేట్ చేసి ఉండేవాడు.ప్రస్తుతం జైశ్వాల్ తన కెరీర్లో తన 39వ టెస్ట్ ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. అతను 2000 పరుగుల మార్క్‌ను దాటి ఉంటే, రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్ ల రికార్డును అధిగమించి ఉండేవాడు. వీరిద్దరూ 40 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని చేరుకున్నారు.**

కేవలం 21 టెస్ట్ మ్యాచ్‌లలోనే, జైశ్వాల్ ఇప్పటికే 1990 పరుగులు సాధించాడు. ఇందులో 5 సెంచరీలు, 12హాఫ్ సెంచరీలు ఉన్నాయి. స్వదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అతని ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లలో తన ఎంట్రీ టెస్టుల్లోనే సెంచరీలను సాధించాడు.యశస్వి జైశ్వాల్‌కు ఇంగ్లాండ్‌పై ఆడడం బాగా నచ్చినట్లుంది. లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్టులో సెంచరీ సాధించిన తర్వాత, రెండో టెస్టులో ఏకంగా 87 పరుగులు చేశాడు. గతేడాది ఇంగ్లాండ్ భారత్‌లో పర్యటించినప్పుడు కూడా జైశ్వాల్ ఆ సిరీస్‌లో అద్భుతంగా ఆడి, ఐదు మ్యాచ్‌లలో రెండు డబుల్ సెంచరీలు బాదాడు. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ బ్యాట్‌తో మరోసారి ఆకట్టుకున్నప్పటికీ, సెంచరీని చాలా తక్కువ తేడాతో మిస్ చేసుకున్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో 87 పరుగుల వద్ద ఔటయ్యాడు.కేఎల్ రాహుల్‌తో కలిసి ఓపెనింగ్ బ్యాటింగ్‌కు వచ్చిన జైశ్వాల్, రాహుల్ కేవలం 2 పరుగులకే క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో ఔట్ అవ్వడంతో బాధ్యతను తన భుజాల మీద వేసుకున్నాడు. స్కోరు 15 పరుగుల వద్ద రాహుల్ ఔటైనప్పటికీ, జైశ్వాల్ ఎటువంటి ఆందోళన లేకుండా ఆడాడు.తను మొదట కరుణ్ నాయర్‌తో, ఆపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కీలక పార్టనర్ షిప్ బిల్డ్ చేశాడు. భారత్‌ను మంచి స్థితికి చేర్చాడు. జైశ్వాల్ దూకుడు ఆటతీరు ఇంగ్లాండ్ బౌలర్లను కలవరపెట్టింది. అయితే, 46వ ఓవర్‌లో స్టోక్స్ స్వయంగా బౌలింగ్‌కు వచ్చి మొదటి బంతికే వికెట్ తీశాడు. అతని మొదటి డెలివరీకే జైశ్వాల్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. జైశ్వాల్ 107 బంతుల్లో చేసిన 87 పరుగుల ఇన్నింగ్స్‌లో 13 బౌండరీలు ఉన్నాయి. డే 1లో భారత్ మంచి స్కోరు సాధించడంలో జైశ్వాల్ కీలక పాత్ర పోషించాడు.

## పాకిస్థాన్ జట్టు భారత్‌కు రావొచ్చు

**భారత క్రీడా మంత్రిత్వ శాఖ వెల్లడి**

2025 ఆసియా హాకీ టోర్నమెంట్‌కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. ఈ టోర్నమెంట్‌లో ఆగస్టు 27న ప్రారంభమై సెప్టెంబర్ 7న ముగుస్తుంది. భారత్‌లోని బిహార్‌లో ఈ పోటీలు జరగనున్నాయి. అయితే ఇటీవల భారత్– పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ హాకీ జట్టు ఇక్కడికి రావడంపై కొద్దిరోజులుగా సందిగ్ధత నెలకొంది. దీనిపై భారత క్రీడా మంత్రిత్వ శాఖ గురువారం కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై భారత్‌కు ఎలాంటి అభ్యంతరం లేదని తాజాగా పేర్కొంది. ఈ విషయంలో పాకిస్థాన్ హాకీ జట్టు భారత్‌కు రావడంపై షరతులు లేవని తెలిపింది. 'భారత్‌లో ఏ టోర్నమెంట్ లోనైనా ఆడేందుకు ఏ జట్టుకు కూడా మేం వ్యతిరేకం కాదు. కానీ, ద్వైపాక్షిక సిరీస్‌ల్లో మాత్రం మా వైఖరి వేరుగా ఉంటుంది' అని క్రీడా మంత్రిత్వశాఖ అధికారి ఒకరు మీడియాతో చెప్పారు. కాగా ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన షెడ్యూల్ ఇంకా రిలీజ్ కావాల్సి ఉంది.



# భారీ సిక్సర్లలతో రెచ్చిపోతున్న వైభవ్ సూర్యవంశీ

**వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో ఆడుతున్నాడు. అక్కడ తనలోని మరో కోణాన్ని చూపిస్తూ, భారీ సిక్సలతో రెచ్చిపోతున్నాడు. ఈ క్రమంలో జట్టుకు విజయాలు అందిస్తూ సంచలనంగా మారాడు. అండర్ 19 సిరీస్‌లోని మూడవ వన్డేలో కేవలం 14 పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ, ఆ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఏకంగా 24 మంది బ్యాటర్ల కంటే రెండు అడుగులు ముందున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.భారత్ యు19 వర్సెస్ ఇంగ్లాండ్ యు19 మధ్య జరుగుతున్న యూత్ సిరీస్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. ముఖ్యంగా సిక్సర్లు కొట్టడంలోనూ, తన స్ట్రైక్ రేట్‌తో ప్రత్యర్థులను భయపెడుతూ దూసుకెళ్తున్నాడు. ఈ సిరీస్‌లో అతని ప్రదర్శన, గత రికార్డులను పరిశీలిస్తే ఎంత అద్భుతంగా రాణించాడో స్పష్టమవుతుంది.**



రెండు జట్ల మధ్య 5 వన్డే మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. కాగా, ఇప్పటికే 3 మ్యాచ్‌లు ముగిశాయి. ఆ 3 మ్యాచ్‌లలో మొత్తం 25 మంది బ్యాటర్లు క్రీజులో తమ బలాన్ని చూపించారు. వారిలో ఒకరు వైభవ్ సూర్యవంశీ. కానీ వైభవ్ సూర్యవంశీ దరిదాపుల్లో కూడా ఎవరూ లేకపోవడం గమనార్హం. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో యూత్ వన్డేలో వైభవ్ సూర్యవంశీ కేవలం 31 బంతుల్లో 86 పరుగులు చేసి భారత జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 6 ఫోర్లు, రికార్డుస్థాయిలో 9 సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ ఏకంగా 277.41గా నమోదైంది. కేవలం 20 బంతుల్లోనే తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఇది భారత %ఖ%19 క్రికెట్‌లో రిషబ్ పంత్ (18 బంతుల్లో) తర్వాత రెండో అత్యంత వేగవంతమైన అర్ధశతకం. తన 86 పరుగులలో 78 పరుగులు బౌండరీలు, సిక్సర్ల రూపంలోనే వచ్చాయి. ఇది అతని విధ్వంసకర బ్యాటింగ్‌కు నిదర్శనం. ఇంగ్లాండ్‌పై కొట్టిన 9 సిక్సర్లతో, వైభవ్ సూర్యవంశీ %ఖ%19 వన్డేలలో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు మన్‌దీప్ సింగ్ (8 సిక్సర్లు) పేరిట ఉండేది. 20 బంతుల్లోనే అర్ధశతకం సాధించి, భారత %ఖ%19 క్రికెట్‌లో రిషబ్ పంత్ తర్వాత రెండో వేగవంతమైన అర్ధశతకకారిగా నిలిచాడు. వైభవ్ సూర్యవంశీ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 179 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. అతని ప్రస్తుత సిరీస్ స్ట్రైక్ రేట్ 213.09. మిగిలిన ఏ భారత %ఖ%19 బ్యాట్స్‌మెన్ కూడా సిక్సర్ల సంఖ్యలో లేదా స్ట్రైక్ రేట్‌లో వైభవ్ సూర్యవంశీకి దరిదాపుల్లో కూడా లేరు. అతని దూకుడైన ఆటతీరు, బౌండరీలు కొట్టే సామర్థ్యం, ముఖ్యంగా సిక్సర్లతో స్కోరు వేగాన్ని పెంచడం అతన్ని ప్రత్యేకంగా నిలబెడుతోంది. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇటువంటి అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తున్న వైభవ్ సూర్యవంశీ, భారత క్రికెట్‌కు ఒక గొప్ప ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు. అతని అసాధారణ బ్యాటింగ్ సామర్థ్యం, సిక్సర్లు కొట్టే నైపుణ్యం చూస్తుంటే, అతను త్వరలోనే సీనియర్ జట్టులో చోటు దక్కించుకునే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# నమిత్ మల్హోత్రా రామాయణ-ప్రపంచంలోనే గొప్ప ఇతిహాసం- అత్యద్భుతమైన 'రామాయణ

## ది ఇంట్రడక్షన్' రిలీజ్, గ్రౌండ్ బ్రేకింగ్ ఈస్ట్-వెస్ట్ కొలాబరేషన్

5000 సంవత్సరాల క్రితం జరిగిన గొప్ప ఇతిహాసం ప్రపంచవ్యాప్తంగా 2.5 బిలియన్ల మంది భక్తికి ప్రతీక నమిత్ మల్హోత్రా 'రామాయణ' రెండు భాగాల లైవ్-ఆక్షన్ సినిమాటిక్ యూనివర్స్‌గా, ఇప్పటి వరకు రూపొందిన అతి పెద్ద టెంట్‌పోల్ సినిమాల స్థాయిని రీఇమాజిన్ చేయనుంది. ఈ చిత్రం హాలీవుడ్, భారతదేశానికి చెందిన ప్రతిభావంతులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే, ఇప్పటివరకు ఎప్పుడూ చూడని గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ని అందించబోతోంది.

నితేశ్ తివారీ దర్శకత్వంలో, నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, 8 సార్లు ఆస్కార్ అందుకున్న VFX స్టూడియో DNEG సంయుక్తంగా, యాష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ తో కలిసి నిర్మిస్తున్న రామాయణ, IMAX కోసం చిత్రీకరించబడుతోంది. ఈ చిత్రం పార్ట్ 1 – దీపావళి 2026లో, పార్ట్ 2 – దీపావళి 2027లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

జూలై 3, 2025:
ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న సినీ ఈవెంట్ కి నాంది పలికేలా మేకర్స్ 'రామాయణ: ది ఇంట్రడక్షన్' పేరిట ఈ ఎపిక్ మూవీని గ్లోబల్‌గా ఆవిష్కరించారు. ఇది పురాణాలలోని రెండు అత్యంత ప్రసిద్ధ శక్తులైన రాముడు vs. రావణ మధ్య కాలాతీత యుద్ధానికి వేదికగా నిలిచింది. ఈ ప్రయోగం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది ఈ లాంచ్ భారతదేశంలోని తొమ్మిది ప్రధాన నగరాలలో ఫ్యాన్ స్క్రీనింగ్స్ ద్వారా, అలాగే న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ లో భారీ బిల్బోర్డ్ టేకోవర్ ద్వారా వరల్డ్ వైడ్ గా జరిగింది. విజనరీ దర్శక నిర్మాత నమిత్ మల్హోత్రా నేతృత్వంలో, యాష్ సహనిర్మాతగా రూపొందిస్తున్న ఈ రామాయణ... ఆస్కార్ అవార్డు పొందిన సాంకేతిక నిపుణులు, హాలీవుడ్ నిపుణులు, భారతీయ నటీనటులు, కథా కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొస్తోంది. ఇది మన నాగరికతలోని అత్యంత శక్తివంతమైన ఇతిహాసాన్ని ఆధునిక సాంకేతికతతో, భారతీయ సంస్కృతి మూలాలపై ఆధారపడిన ప్రపంచస్థాయి సినిమాటిక్ యూనివర్స్‌గా రీడిఫైన్ చేయనుంది.

కథ:
కాలానికి అతీతమైన యుగంలో, ఈ బ్రహ్మాండం సమతుల్యంలో



కొనసాగుతోంది . ఈ సమతుల్యాన్ని బ్రహ్మ (సృష్టికర్త), విష్ణు (రక్షకుడు), శివుడు (లయకారుడు) త్రిమూర్తులు కాపాడుతూ ఉంటారు. దేవతలు, ఋషులు, మనుషులు, రాక్షసుల మధ్య సమరసతను ఈ త్రిమూర్తులే నిలుపుతున్నారు. కానీ ఆ సమతుల్యంలోంచి, ఇప్పటివరకు ఎప్పుడూ లేనంతటి ఒక విపరీత శక్తి ఉద్భవిస్తుంది.

ఒక రాక్షస శిశువు, సృష్టిలోనే అత్యంత భయంకరుడు, దుర్జేయుడు అయిన రావణుడిగా మారతాడు. అతని గర్జన ఆకాశాలను కంపింపజేస్తుంది. అతని ఉద్దేశ్యం విష్ణువును నాశనం చేయడం. ఎందుకంటే అతను ఎప్పుడూ తన జాతికి విరోధంగా ఉన్నాడని అతడి నమ్మకం.

అతడిని ఆపేందుకు, విష్ణువు తన బలహీనమైన రూపమైన ఒక మానవ రాజకుమారుడైన రాముడిగా భూమిపై అవతరిస్తాడు.

ఇక్కడినుంచే మొదలవుతుంది శాశ్వత యుద్ధం:
రాముడు vs రావణుడు
మనిషి vs రాక్షసుడు
వెలుగు vs చీకటి
రామాయణం ఒక బ్రహ్మాండ యుద్ధగాథ, శాశ్వత విధి, గొప్ప విజయం — ఇది ఈ రోజుకీ బిలియన్ మందిలో స్ఫూర్తిని రగిలించేస్తోంది.

నటీనటులు & సాంకేతిక బృందం
భారతదేశపు అగ్రశ్రేణి తారలు రామాయణంలో ప్రధాన పాత్రలుగా నటిస్తున్నారు. భారతీయ సినిమాలో నాలుగో తరం ఐకాన్ రణబీర్ కపూర్ రాముడిగా నటిస్తున్నారు. పాన్ ఇండియా సూపర్‌స్టార్ & సహనిర్మాత యష్ రావణుడిగా అందరి మనసులను గెలుచుకున్న అభిమాన నటి సాయి పల్లవి సీతగా హనుమంతుడిగా సన్నీ డియోల్ – లక్ష్మణుడిగా రవి దూబె నటిస్తున్నారు.

ఈ శక్తివంతమైన తారాగణానికి తోడుగా, అద్భుతమైన సాంకేతిక బృందం మద్దతిస్తోంది. తొలిసారి ఆస్కార్ అవార్డు విజేతలు హాన్స్ జిమ్మర్, ఏ.ఆర్. రెహ్మాన్ కలిసి సంగీతం అందిస్తున్నారు. హాలీవుడ్‌లో అగ్రశ్రేణి స్టంట్ డైరెక్టర్లు టెర్రీ నోటరీ (Avengers, Planet of the Apes), గై నోరిస్ (Mad Max: Fury Road, Furiosa) గ్రాండ్ యుద్ధ సన్నివేశాలను రూపొందిస్తున్నారు. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్లు రవి బన్సాల్ (Dune 2, Aladdin) రాంసే ఏవరీ (Captain America, Tomorrowland ) కలిసి పనిచేస్తున్నారు — ఇది ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందించనుంది.

నిర్మాత, దర్శకుడు, Prime Focus వ్యవస్థాపకుడు, DNEG CEO అయిన నమిత్ మల్హోత్రా మాట్లాడుతూ..“ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడికీ సంబంధించిన ఒక సాంస్కృతిక ఉద్యమం. రామాయణం ద్వారా మేము కేవలం చరిత్రను తిరిగి చెబుతున్నట్లు కాదు — మేము మన వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాం. ప్రపంచస్థాయి ప్రతిభను ఒకచోట కలిపి, ఈ కథను నిజమైన భావోద్వేగంతో, నూతనమైన సినిమాటిక్ టెక్నాలజీతో చెప్పగలగడం సాధ్యమవుతోంది. ఇంతకుముందు రామాయణాన్ని ఎన్నోసార్లు చూశాం — కానీ ఈ వెర్షన్‌లో దాని దృశ్యాలు, యుద్ధాలు అన్నీ నిజమైన వైభవం, విస్తృతతతో రీఇమేజిన్ చేయబడుతున్నాయి. భారతీయులైన మనకు ఇది నిజం. ఇప్పుడు ఇది ప్రపంచానికి మనం ఇచ్చే బహుమతి'అన్నారు.

దర్శకుడు నితేశ్ తివారీ మాట్లాడుతూ..రామాయణం అనేది మనందరం చిన్ననాటి నుంచి ఎదిగి విన్న, చూసిన కథ. ఇది మన సంస్కృతికి ఆత్మవంటిది. ఆ ఆత్మను గౌరవించడమే మా లక్ష్యం — అదే సమయంలో ఈ కథకు అర్హమైన సినిమాటిక్ స్థాయిలో ప్రజెంట్ చేయాలనుకున్నాం. ఒక దర్శకుడిగా, ఇది నా కోసం ఒక భారీ బాధ్యత మాత్రమే కాదు — ఓ గౌరవప్రదమైన అవకాశమూ. ఈ కథ ఎందరో తరాలుగా ఎందుకు నిలిచిపోయిందంటే అది మన లోపల వున్న ఒక శాశ్వతమైన, లోతైన భావనను తాకుతుంది. మేము కేవలం ఒక సినిమా తీస్తున్నాం కాదు మేము ఒక దృష్టిని అందిస్తున్నాం. అది భక్తితో పుట్టినదే, శ్రేష్ఠతతో రూపొందించబడింది, మరియు సరిహద్దులను దాటి పోవడానికి రూపొందించబడింది'అన్నారు.

ప్రపంచంలోని అత్యంత విశేష అనుభూతిని ఇచ్చే ఫార్మాట్లలో, ముఖ్యంగా IMAX కోసం రూపొందించబడిన రామాయణ, ప్రేక్షకులను అద్వితీయమైన థియేట్రికల్ అనుభవంలోకి తీసుకెళ్లేలా రూపొందుతోంది. ఇది ఇతిహాసాల్లో ఎన్నటికీ నిలిచిపోయే ఒక మహాకావ్యంలోనికి సినిమాటిక్ ప్రయాణం.

ఈ గ్లింప్స్‌ను ప్రత్యేకంగా మీడియా కోసం హైదరాబాద్ ప్రసాద్ మల్టీప్లెక్స్‌లోని PCX స్క్రీన్‌పై ప్రీమియర్ చేశారు. అందరూ ఆశ్చర్యపోయేలా, అది అద్భుత అనుభూతిని కలిగించింది. విమర్శకులు దీన్ని ఒక విజువల్ వండర్‌గా ప్రశంసించగా, “ఇలాంటి అనుభవం మేము ఇప్పటివరకు ఎప్పుడూ చూడలేదు” అని అభిప్రాయపడ్డారు.

# 'హరి హర వీరమల్లు' ట్రైలర్.. గర్జించిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

**★ఈసారి డేట్ మారదు.. ఇండస్ట్రీ రికార్డులు మారతాయి : చిత్ర దర్శకుడు జ్యోతికృష్ణ**
**★ఘనంగా 'హరి హర వీరమల్లు' ట్రైలర్ ఆవిష్కరణ వేడుక**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు' ట్రైలర్ విడుదలైంది. పవన్ కళ్యాణ్ చారిత్రక యోధుడిగా కనువిందు చేయనున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. జూలై 24న



విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలకు విశేష స్పందన లభించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ తో అంచనాలు రెట్టింపు అయ్యాయి.

జూలై 3(గురువారం) హైదరాబాద్ లోని విమల్ థియేటర్ లో 'హరి హర వీరమల్లు' ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అలాగే అభిమానుల కోసం దేశవ్యాప్తంగా పలు థియేటర్లలో ట్రైలర్ ను ప్రదర్శించారు. భారీ సంఖ్యలో అభిమానులు తరలి రావడంతో థియేటర్లన్నీ కళకళలాడాయి.

'హరి హర వీరమల్లు' ట్రైలర్ ను మూడు నిమిషాల నిడివితో రూపొందించారు. ట్రైలర్ లో ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉంది. పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ చూడని విధంగా సరికొత్తగా కనిపిస్తున్నారు. ఢిల్లీ సుల్తానులు నుండి సనాతన ధర్మాన్ని రక్షించడానికి నడుం బిగించిన యోధుడు, మొఘల్ శక్తిని ధిక్కరించిన వీరుడు 'వీరమల్లు'గా పవన్ కళ్యాణ్ కనిపించిన తీరు కట్టిపడేసింది. మొఘల్ సామ్రాజ్యంలో అత్యంత అపఖ్యాతి పాలైన పాలకులలో ఒకరైన ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ భయంకరంగా కనిపిస్తున్నారు. 'కోహినూర్ వజ్రం' కోసం పోరాటం, మొఘలులతో వీరమల్లు తలపడటం వంటి సన్నివేశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.

గంభీరమైన రూపాన్ని కనబరుస్తూ, సనాతన ధర్మం పట్ల మక్కువను వ్యక్తపరుస్తూ.. భయమనేది ఎరుగని వీరుడు 'వీరమల్లు'గా పవన్ కళ్యాణ్ కనిపించిన తీరు నభూతో నభవిష్యత్. వీరమల్లు పాత్ర కోసం తనని తాను మలచుకున్న తీరు అమోఘం. యాక్షన్ సన్నివేశాల్లో పవన్ కళ్యాణ్ మరింతగా ఆకట్టుకున్నారు. తన అద్భుతమైన అభినయం, ఆహార్యంతో వీరమల్లు పాత్రకు ప్రాణం పోశారు.

ట్రైలర్‌లోని "ఆంధి వచ్చేసింది" అనే డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ స్ఫూర్తిదాయక రాజకీయ ప్రయాణాన్నిఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన మాటను గుర్తు చేసేలా ఉన్న ఈ డైలాగ్.. అభిమానుల రోమాలు నిక్కబొడిచేలా చేస్తోంది. "అందరూ నేను రావాలని దేవుడిని ప్రార్థిస్తారు... కానీ మీరు మాత్రం నేను రాకూడదని కోరుకొంటున్నారు" అనే మరో డైలాగ్ కూడా పవన్ కళ్యాణ్ ప్రస్తుత ఇమేజ్ కి తగ్గట్టుగా అభిమానులు మెచ్చేలా ఉంది.

ట్రైలర్ లో అణువణువునా దర్శకత్వ ప్రతిభ కనిపించింది. దర్శకుడు జ్యోతి కృష్ణ చారిత్రక కథకు తగ్గట్టుగా చిత్రానికి భారీతనాన్ని తీసుకొచ్చారు. ట్రైలర్‌లో యుద్ధ సన్నివేశాలు, ముఖ్యంగా వీరమల్లు-మొఘలుల మధ్య యుద్ధ సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. బలం మరియు శక్తికి చిహ్నంగా చిత్రాన్ని మలిచిన తీరు మెప్పించింది. అలాగే, వీరమల్లు పాత్రకు కేవలం పవన్ కళ్యాణ్ అభిమానులే కాకుండా, అందరూ ఆకర్షితులయ్యేలా తీర్చిదిద్దారు.

పంచమి పాత్రలో నిధి అగర్వాల్ చక్కగా ఒదిగిపోయారు. ఛాయాగ్రాహకులు జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస సన్నివేశాలను అందంగా చిత్రీకరించారు. ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉండి, ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తోంది. ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి తన అద్భుతమైన సెట్ లతో ప్రేక్షకులను మొఘల్ యుగంలోకి తీసుకువెళ్లారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి తన నేపథ్య సంగీతంతో ట్రైలర్ ను మరోస్థాయికి తీసుకెళ్ళారు. ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ అద్భుతంగా ఉంది.

ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చిత్ర సమర్పకులు, ప్రముఖ నిర్మాత ఎ. ఎం. రత్నం మాట్లాడుతూ.. "చరిత్రను గుర్తుచేసే సినిమా ఇది. పవన్ కళ్యాణ్ గారు చేసిన పూర్తిస్థాయి పాన్ ఇండియా యాక్షన్ చిత్రమిది. మీ ఆనందం చూస్తుంటేనే.. ట్రైలర్ మీ అంచనాలకు మించి ఉందని అర్థమవుతోంది. సినిమా ఇంతకుమించి ఉంటుంది. ఈ చిత్రం ఇంత అద్భుతంగా రావడానికి నా కుమారుడు జ్యోతికృష్ణ ఎంతగానో శ్రమించాడు. ఇప్పటిదాకా మీరు పవర్ స్టార్ ను చూశారు, ఈ సినిమాలో రియల్ స్టార్ ను చూస్తారు. పవన్ కళ్యాణ్ గారు సినీ జీవితంలోనే కాదు.. నిజజీవితంలోనూ రియల్ హీరో." అన్నారు

నిర్మాత ఎ. దయాకర్ రావు మాట్లాడుతూ.. "ఇది ట్రైలర్ మాత్రమే. అసలు సినిమా జూలై 24న వస్తుంది. ఆరోజు అసలైన పండుగ జరుపుకోబోతున్నాం. ఇది మా టీం ఆరు సంవత్సరాల కష్టం. సినిమా అద్భుతంగా వచ్చింది. పవన్ కళ్యాణ్ గారి హృదయంలోనుంచి వచ్చే మాటలను ప్రతిబింబించేలా ఈ సినిమా ఉంటుంది. మన చరిత్రను మనకు గుర్తు చేస్తుంది." అన్నారు.

దర్శకుడు జ్యోతి కృష్ణ మాట్లాడుతూ.. "కొందరు సినిమా గురించి అసత్య ప్రచారాలు చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా.. మా పని మేము చేసుకుంటూనే ఉన్నాము. ఎ. ఎం. రత్నం గారు ఎక్కువగా భారీ బడ్జెట్ సినిమాలే చేస్తారు. పవన్ కళ్యాణ్ గారి ఇమేజ్ కి ఎంత బడ్జెట్ పెట్టినా తక్కువే అనిపిస్తుంది. ఇండియా మొత్తం తిరిగి చూసేలా ఈ సినిమా ఉండబోతుంది. అప్పట్లో ఖుషి సినిమా అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా నిలిచింది. ఆ తర్వాత తెలుగులో మొదటి వంద కోట్ల సినిమా గబ్బర్ సింగ్. అది పవర్ స్టార్ అంటే. ఇప్పుడు మన సినిమాతో మరో భారీ విజయం సాధించబోతున్నాం. ఈ సినిమాకి పునాది వేసిన క్రిష్ గారికి ధన్యవాదాలు. అలాగే తన విలువైన సమయాన్ని కేటాయించి, మాకు అండగా నిలిచిన త్రివిక్రమ్ గారికి కృతజ్ఞతలు. చివరిగా ఒక్క మాట. ఈసారి డేట్ మారదు.. ఇండస్ట్రీ రికార్డులు మారతాయి." అన్నారు. కథానాయిక నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. "మీ అందరికీ ట్రైలర్ నచ్చింది అనుకుంటున్నాను. ఈ సినిమాతో ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ కొట్టబోతున్నాం." అన్నారు. మొత్తం మీద, 'హరి హర వీరమల్లు' ట్రైలర్ అంచనాలకు మించి ఉంది. పవన్ కళ్యాణ్, జ్యోతి కృష్ణ ద్వయం తమ అసాధారణ ప్రతిభతో ఓ గొప్ప దృశ్యకావ్యానికి జీవం పోశారు. ట్రైలర్ లో చూసింది తక్కువేనని, ఇంతకు మించి ఎన్నో రెట్ల అద్భుతాన్ని సినిమాలో చూడబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. 'హరి హర వీరమల్లు' చిత్రం జూలై 24వ తేదీన తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

## జూలై 11 నుంచి సోనీ లివ్‌లోకి రాబోతోన్న టొవినో థామస్ రీసెంట్ బ్లాక్ బస్టర్ హిట్ 'నరివేట్ట'

రీసెంట్‌గా రిలీజ్ అయిన మలయాళ యాక్షన్-డ్రామా 'నరివేట్ట' చిత్రానికి విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అలాంటి బ్లాక్ బస్టర్ ఇప్పుడు ఓటీటీలోకి రాబోతోంది. జూలై 11 నుంచి 'నరివేట్ట' చిత్రం సోనీ లివ్‌లోకి రాబోతోంది. ఇండియా సినిమా కంపెనీ బ్యానర్‌పై టిప్పుషన్, షియాస్ హసన్ నిర్మించిన ఈ చిత్రానికి అనురాజ్ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ నరివెట్ట చిత్రంలో టొవినో థామస్ ఇప్పటి వరకు పోషించిన ఓ పవర్ ఫుల్ పాత్రను పోషించారు.



ఓ యంగ్ అండ్ హానెస్ట్ పోలీస్ కానిస్టేబుల్‌గా వర్గీస్ (టొవినో థామస్) నటించారు. వయనాడ్ ప్రాంతానికి వర్గీస్ ట్రాన్స్‌ఫర్ అవ్వడం, అక్కడి పరిస్థితులపై పోరాడటం అనే కాన్సెప్ట్‌ను అద్భుతంగా చూపించారు. ఆదివాసీ సంఘాలు తమకు భూమిని కేటాయించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడంపై తీవ్ర నిరసనలో వెల్లువెత్తుతాయి. ఈ పరిస్థితుల్ని ఆ కానిస్టేబుల్ ఎలా చక్కబెట్టాడు అనేది కథ.

ఈ చిత్రంలో టోవినో థామస్‌తో పాటు, సూరజ్ వెంజరమూడు, చేరన్, ఆర్య సలీం, ప్రియంవద కృష్ణన్, ప్రణవ్ టియోఫిన్ వంటి వారు నటించారు. ఎన్ ఎం బాదుషా ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా, జేక్స్ బెజోయ్ సంగీతం దర్శకుడిగా పని చేశారు. ఇది ఆలోచింపజేసే ఓ ఎంగేజింగ్ డ్రామా. అందరూ తప్పక చూడవలసిన చిత్రం.

## విరాటపాలెం: PC మీనా రిపోర్టింగ్' భారీ విజయం తరువాత ZEE5 లోకి రానున్న 'భైరవం'

భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అయిన ZEE5 తాజాగా తెలుగు ఒరిజినల్ సిరీస్ 'విరాటపాలెం: PC మీనా రిపోర్టింగ్'తో మళ్ళీ అందరినీ ఆకట్టుకుంది. ఓటీటీలోకి వచ్చిన రెండు,మూడు రోజుల్లోనే 50 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను క్రాస్ చూసి దూసుకుపోతోంది. ఈ సూపరనేచ◌ురల్ థ్రిల్లర్ సిరీస్ ఆడియెన్స్‌ను తెగ ఆకట్టుకుంటోంది. ఇక ఈ భారీ విజయం తరువాత ZEE5 సంస్థ మరో క్రేజీ చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. రీసెంట్ బ్లాక్ బస్టర్ మూవీ 'భైరవం' త్వరలోనే ZEE5లోకి రాబోతోందని ప్రకటించారు.

ప్రస్తుతం ZEE5లో 'విరాటపాలెం' సిరీస్ టాప్‌లో ట్రెండ్ అవుతోంది. కెవి శ్రీరామ్ నిర్మించిన ఈ సిరీస్‌ను కృష్ణ పోలూరు డైరెక్ట్ చేశారు. అభిజ్ఞ వూతలూరు, చరణ్ లక్కరాజు ప్రముఖ పాత్రలు పోషించారు. 1980లలో ఆంధ్రప్రదేశ్‌లోని విరాటపాలెం అనే గ్రామంలో ప్రతి వధువు తన పెళ్లి రోజున చనిపోతుంటుంది. అదొక శాపం అని గ్రామస్థులు భయంతో వణికిపోతుంటారు. అలా దాదాపు ఓ పదేళ్ల పాటుగా గ్రామంలో వివాహం అనేది జరగదు.



భయం, మూఢనమ్మకాల మధ్య కొట్టుమిట్టాడుతూ ఉండే ఆ ఊర్లోకి పోలీసు కానిస్టేబుల్ మీనా (అభిజ్ఞ వూతలూరు) వస్తుంది. శాపగ్రస్తమైన గ్రామంలోకి ప్రవేశించి అక్కడి ప్రజల్ని ప్రశ్నించడానికి ధైర్యం చేస్తుంది. ఆ ఊరి రహస్యాల్ని ఎలా తెలుసుకుంది? అది శాపమా? ఎవరైనా చేస్తున్న హత్యలా? అనే ఉత్కంఠ, థ్రిల్స్ కలిగించే అంశాలతో సిరీస్ సాగుతుంది.

జూన్ 26న ప్రీమియర్ అయిన విరాటపాలెం: PC మీనా రిపోర్టింగ్ ప్రశంసలు అందుకుంటోంది. ఒరిజినల్ కంటెంట్, నాణ్యమైన షోలను అందించే ZEE5 నిబద్ధతను చాటడంలో ఈ సిరీస్ ఓ ఉదాహరణ అని చెప్పుకోవచ్చు. ప్రత్యేకంగా ZEE5లో 'విరాటపాలెం: PC మీనా రిపోర్టింగ్' స్ట్రీమింగ్ అవుతోంది. అందరూ తప్పక చూడండి.

## పోలీస్ వారి హెచ్చరిక నుంచి ఇదేమీ రాజ్యం సాంగ్ లాంచ్ చేసిన పరుచూరి గోపాల్ కృష్ణ గారు - గ్రాండ్ రిలీజ్ జూలై 18th

పోలీస్ వారి హెచ్చరిక సినిమా లోని సామాజిక చైతన్య గీతాన్ని ఎర్ర అక్షరాల రచయిత , తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు పరుచూరి గోపాల కృష్ణ ఆవిష్కరించారు. అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వం లో రూపొందిన ఈ చిత్రాన్ని తూలికా



తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ నిర్మించారు.

ఈ సందర్భంగా పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ..చాలా రోజుల తరువాత వెండితెర పైన మళ్ళీ ఇటువంటి అభ్యుదయ గీతాన్ని చూస్తున్నాను ఈ పాటలో ఉన్న గమ్మత్తు వైవిధ్యం ఏమిటంటే ఇది ఏ పార్టీనో ఏ సిద్ధాంతాన్నో ప్రచారం చేసే పాట కాదు ఈ సినిమా కథ ప్రస్తావిస్తున్న ఒకానొక ఘోరాన్ని నిగ్గదీసి ప్రశ్నించే పాట అన్నారు.

చిత్ర దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ... తెలుగు సినీ పరిశ్రమలో భుజం మీద ఎర్ర శాలువాను కప్పుకొని తిరుగుతున్న అభ్యుదయ అక్షరం పరుచూరి గోపాలకృష్ణ గారి చేతుల మీదుగా ఈ ప్రశ్నించే పాట ఆవిష్కరించ బడడం తమ యూనిట్ మొత్తానికి సంతోషాన్ని కలిగిస్తుందని" పేర్కొన్నారు.

చిత్ర నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ "సినీ పెద్దలందరి ఆశీస్సులతో మా సినిమా ను జూలై మూడవ వారంలో విడుదల చేస్తున్నాము , త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాము , సమాజం లోని అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే పక్కా కమర్షియల్ సినిమా గా మేము ఈ చిత్రాన్ని రూపొందించాము" అని వివరించారు .

చిత్ర కథానాయకుడు సన్నీ అఖిల్ మాట్లాడుతూ... "తను హీరోగా నటిస్తున్న మొదటి చిత్రం లో రెగ్యులర్ పంథాలో అందమైన కాస్ట్యూమ్స్ తొడుక్కొని ప్రేమ గీతాలు పాడుకుంటూ హీరోయిన్ వెంట తిరిగే పాత్రను కాకుండా సీనియర్ నటులు మాత్రమే పోషించే యాక్టింగ్ సత్తాను చాటుకోవడానికి అవకాశమున్న పాత్రను పోషించే అవకాశం లభించడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను" అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756